సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

సోమవారం • 12 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 196 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

స్వచ్ఛభారత్ దిశగా..



వార్త 3లో

కర్రి సీతారాంకు హైకోర్టులో ఊరట



ఫైల్ ఫోటోలు

- వ్యవసాయం చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు
- భూమి బదలాయించ కూడదంటూ కోర్టు స్పష్టం

సింహాచలం, న్యూస్‌లీడర్ : సింహాచలం దేవస్థానం భూమిని ఆక్రమించారంటూ మాజీ శాసన సభ్యుడు కర్రి సీతారాంపై చేసిన ఆరోపణలకు బ్రేక్ పడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి ఈ భూమిలోకి దేవస్థానం యాజమాన్యం రావడానికి వీలులేకుండా పోయింది. దీంతో దేవస్థానం ఈఓ రామచంద్రమోహన్ తలదించుకోవలసి వచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సు లేకలతో దేవస్థానం భూముల కబ్జాకు అనుమతిస్తున్న ఈఓ రామచంద్రమోహన్ లేనిపోని వ్యవహారాల్లో దూరి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. 1999 చిల్లా అప్పల నర్సయ్య తనకు కోర్టుద్వారా సంక్రమించిన దేవస్థానం వ్యవసాయ భూమి రెండున్నర ఎకరాలను కర్రి సీతారం కొనుగోలు చేసారు. అయితే ఈ భూమి దేవస్థానం భూమి అని దీనివిలువ రూ.30కోట్ల విలువ వుంటుందని ఈవో రామచంద్రమోహన్ పత్రికలకు చెప్పి నానా హడావిడి చేసారు. ముఖ్యంగా దీనివెనుక ఏఈఓ కృష్ణమాచారి వున్నారు. కృష్ణమాచారి ఏది చెబితే దానికి వంత పాడడమే ఈఓ రామచంద్రమోహన్ పనిగా వుందని సిబ్బందే గేలి చేస్తున్నారు. దేవస్థానం భూముల్లో దాదాపుగా 10వేల ఇళ్ల నిర్మాణాలకు కారణం కూడా కృష్ణమాచారే అన్న విషయం అందరికీ తెలిసిందే . హుద్‌హుద్‌లో ఇళ్లు పడిపోయిందనే సాకుతో వందలాది ఇళ్ల నిర్మాణాలకు వీళ్లు బేరం పెట్టుకున్నారు. తమకు డబ్బు ఇవ్వని వారిపై తమ ప్రతాపాన్ని చూపించి లేనిపోని హడావిడి చేయడం కూడా వీరికి అలవాటైపోయింది. ఇందులో భాగంగానే కర్రి సీతారాంపై లేనిపోని ఆరోపణలు చేసి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం చేసారు. పైగా అది రూ.30కోట్ల ఆస్తి అని, దానిని కర్రి సీతారాం కాజేసారని అసత్య ఆరోపణలు చేసారు. అయితే ఈ భూమి విలువ రూ.25లక్షలకు మించి వుండదని, కావాలంటే అంత మొత్తానికి తను ఈ భూమిని తిరిగి దేవస్థానం ఇవ్వడానికి సిద్ధంగా వున్నానని కర్రి రాము వెల్లడించారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసి తన ప్రతిష్టకు భంగం కలిగించిన ఈఓ రామచంద్రమోహన్, కృష్ణమాచారిపై పరువునష్టం దావా వేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ

మిగతా 2లో ▶

పైడి జైరాజ్ తెలుగోడు కావడం మన అదృష్టం

డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనలో ఆచార్య బాబివర్ధన్

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్ : బాలివుడ్, హాలీవుడ్‌లలో నటనతో 75 ఎళ్ళుగా అలరించిన పైడి జైరాజ్ తెలుగురాష్ట్రాలకు కీర్తిప్రతిష్టలను తేవడం మనందరి గర్వకారణమని ఏయూ వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ ముఖ్యసలహదారుడు ఆచార్య బాబివర్ధన్ అన్నారు. విశాఖ పౌరగ్రంథాలయంలో ఆదివారం వైజాగ్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో సుపద క్రియేషన్స్‌పై దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత

మిగతా 2లో ▶



విద్యను జ్ఞాన సముపార్జనకు వినియోగించాలి

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైపు మల్లించటంలో రచయితల భాద్యత కూడా ఉందని అన్నారు. సమకాలీన జీవన వాహినికి చేరువగా ఉన్న రచనలు విరివిగా రావాలని, మారుతున్న కుటుంబ, ఆర్థిక, సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా రచనలు చేయాలని ఆయన రచయితలకు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాలు పడక గదులకు, స్నానాల గదులకు చొరబడుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన భాద్యత, అందుకు అనుగుణమైన రచనలు చేయవలసిన కర్తవ్యం రచయితలదేనని యార్లగడ్డ పేర్కొన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్, కెన్నెడీ స్కూల్, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆర్కిటెక్చర్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో ఆచార్య హోమీ బాబా సమన్వయ కర్తగా, ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత్రి శ్రీమతి పారో ఆనంద్, విఖ్యాత భారతీయ ఆంగ్ల రచయిత అమిష్ త్రిపాఠిలు వక్తలుగా పాల్గొన్నారు. కస్తూరి రంగన్, కమలహాసన్, బర్ఖాదత్, మనీష్ సిన, భారతి మిట్టల్, బైజు రవీంద్రన్, ఆశీష్ నందా, దీపాలి గోయంగా వంటి 150 మంది వక్తలలో యార్లగడ్డ ఒక్కరే తెలుగు వారు కావటం విశేషం.

ఖబడ్దార్.. పవన్‌కళ్యాణ్

తప్పు చేస్తే టీడీపీకి అధోగతే

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుండాలి

గిరిజన ఐక్యవేదిక కార్యాచరణ నిర్ణయం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బోయ, మత్స్య ఇతర కులాల్ని ఎస్టీల్లో చేర్చాలనే నిర్ణయంపై ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రకటన చేయాలని గిరిజన ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎంవీపీ గిరిజన భవన్‌లో రాష్ట్రస్థాయి గిరిజన ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రస్థాయి గిరిజన నాయకులు హాజరై వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మత్స్యకారుల్ని ఎస్టీల్లో చేర్చలని మద్దతిస్తానన్న పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని నేతలంతా ముక్తకంఠంతో తప్పుబట్టారు. ఖబడ్ధార్ పవన్‌కళ్యాణ్ కులమతాలకతీతంగా నేను భారతీయుడని, నాకు కులం మతం లేదు అనే నువ్వు కులాల రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వడమేంటని పవన్ ని ప్రశ్నించారు. కారెం శివాజీ, సత్యపాల్ కమిటీల రిపోర్టు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపడాన్ని వక్తలంతా తప్పుబట్టారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక పొందుపరిచిన అంశాలన్నీ తక్షణమే కార్యాచరణ చేయాలన్నారు. ఇతర కులస్తులను గిరిజనుల్లో చేర్చేతప్పు చేస్తే వచ్చేఎన్నికల్లో టీడీపీ అదోగతి పాలవుతోందని హెచ్చరించారు. గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్ వినాయక్ మాట్లాడుతూ ఈనెల 12తేదీనుంచి 28వరకూ రాష్ట్రవ్యాప్తంగా వివిద విధాలుగా నిరసనలు చేపడతామన్నారు. 12న లక్కగూడెం, పాడేరు, అనంతగిరి లలో గిరిదీక్ష, 15తేదీన పవన్ దిష్టిబొమ్మల దహనం, 17న కలెక్టరేట్లవద్ద నిరసనలు చేపడతామన్నారు. పవన్ కళ్యాణ్ తన అభిప్రాయాన్ని మార్చుకోకపోతే గిరిజన పుత్రుల కోపాగ్నికి గురికాక తప్పదన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్క. చిట్టిబాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70

మిగతా 2లో ▶

మీ కలలను మేం సాకారం చేస్తాం

దుబాయ్‌లో తొలి హిందూ ఆలయ శంకుస్థాపన



దుబాయ్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో హిందువుల తొలి ఆలయ నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. 55వేల చదరపు మీటర్ల స్థలంలో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. బోచసాన్వాసి శ్రీ అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ఆధ్వర్యంలో ఈ ఆలయ నిర్మాణ ప్రాజెక్టు జరుగుతోంది. ఆలయ శంకుస్థాపన అనంతరం ఆయన దుబాయ్‌లోని ఒపెరా హౌస్‌లో ప్రవాస భారతీయులతో ఏర్పాటు చేసిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయ్‌లోని ప్రవాస భారతీయులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 'భారత్ నుంచి వచ్చిన 30 లక్షల మందికి గల్ఫ్ దేశాలు ఆశ్రయం కల్పిస్తున్నాయి. సొంత దేశంలోనే ఉంటున్న భావన కలిగేలా చేస్తున్నందుకు కృతజ్ఞతలు. హిందువుల కోసం ఆలయ నిర్మాణానికి అంగీకరించిన దుబాయ్ యువరాజుకు 125కోట్ల భారతీయుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఆలయం ప్రత్యేకంగా ఉండటమే కాదు.. వసుధైక కుటుంబం అనే సందేశాన్ని కూడా ఇస్తుందని విశ్వసిస్తున్నా' అని మోదీ పేర్కొన్నారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచవ్యాప్తంగా భారత్ ర్యాంకు 142 నుంచి 100కి చేరడం అభినందనీయం. కానీ దీంతో మేము సంతృప్తి చెందడం లేదు. దీన్ని మరింత మెరుగుపడేలా చేసేందుకు కృషి చేస్తాం. మీ కలలను నిజం చేసేందుకు సమష్టి కృషి చేస్తాం' అని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న అతిపెద్ద సంస్కరణలైన వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ), పెద్ద నోట్ల రద్దు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేద ప్రజలు కూడా పెద్ద నోట్ల రద్దును అంగీకించారని పేర్కొన్నారు. జీఎస్‌టీ నిర్ణయం కూడా సరైనదేనని మరో ఏడేళ్లలో ప్రజలు విశ్వసిస్తారని పేర్కొన్నారు.

కూటికుప్పలకు స్వర్ణసింహం ప్రదానం

వైద్యరంగంలో విశేష సేవల గాను అందజేత

ఘనంగా లయన్స్ శతాబ్ది ఉత్సవాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సమాజశ్రేయస్సుకై నిరంతరం శ్రమిస్తూ, వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని పలువురు వక్తలు ఆకాక్షించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏయూలోని టీఎల్ఎన్ సభాహాలులో ఆదివారం రీజనల్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావుకు జాతీయ విశిష్ట సేవా పురష్కారం, స్వర్ణసింహం ప్రదానం చేశారు. భారత ప్రభుత్వ పూర్వ ముఖ్య కార్యదర్శి ఈఏఎస్.శర్మ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ గౌరవ ఉపకులపతి ఆచార్య సి.వి.రావు చేతుల మీదుగా కూటికుప్పలకు పురష్కారం, స్వర్ణసింహం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రమేష్

మిగతా 2లో ▶

జగమేమాయ!



న్యాయమైన మన కోర్కెతీరిస్తే ఇది.. లేకపోతే అది. !

నిర్లక్ష్యపు నీడలో పూర్ణా మార్కెట్ దుర్గాలమ్మ గుడి



పండుగ వేళ కనిపించని ఆధ్యాత్మిక శోభ

మొక్కుబడిగా అన్నదానం

పాలకవర్గంపై వెల్లువెత్తుతున్న విమర్శలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ వాసుల ఇలవేల్పు, పాతనగరం భక్తుల ఆరాధ్యదైవం పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ దేవస్థానం నిర్లక్ష్యానికి గురవుతోందని స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ కూడా కనీసం ఆలయానికి రంగులు వేసి, అలంకరించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో వార్షిక జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాల్లో పూర్ణామార్కెట్ ప్రాంతం వారే కాక కల్లుపాకలు, స్రింగ్ రోడ్డు, పండావీధి, కొబ్బరితోట, తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారు. పేద, ధనిక భేదం లేకుండా అందరూ అమ్మవారికి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకుంటారు. కానుకలు సమర్పించుకుంటారు. ఈ యేడాది కూడా ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు అమ్మవారి ఆలయంలో

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

2

విశాఖపట్నం | సోమవారం 12-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

కూటికుప్పలకు స్వర్ణసింహం ప్రదానం

(మొదటిపేజీ తరువాయి)

దువ్వాడ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిపై నిరంతరం పోరాడుతూ, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావుకు జాతీయ విశిష్ట సేవా పురస్కారాన్ని, స్వర్ణసింహం ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. 210 దేశాలలో 46వేల క్లబ్‌లతో 14 లక్షల మంది సభ్యులతో 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఏకైక సంస్థ లైన్స్ క్లబ్ అని తెలిపారు. తమ సంస్థ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు.

మరింత బాధ్యత పెరిగింది.. కూటికుప్పల సూర్యారావు

దక్షిణ లయన్స్ క్లబ్ అందజేసిన విశిష్ట సేవా పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని డాక్టర్ కూటికుప్పల సూర్యారావు తెలిపారు. తన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తనకు అవకాశం ఉన్నంత వరకు సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తానని కూటికుప్పల ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. మహేశ్వర్, ఎస్. సురేష్ కుమార్, ఎంఆర్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కర్రి సీతారాంకు హైకోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

భూమిలోకి దేవస్థానం యాజమాన్యం వెళ్లడానికి లేదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అదే సమయంలో పిటీషనర్ కర్రి సీతారాంకు కూడా ఈభూమిని వేరే పార్టీకి బదలాయించరాదని కోర్టు స్పష్టం చేసింది. దీంతో సీతారంపై దేవస్థానం అధికారులు చేసిన ఆరోపణలో పసలేదని తేలిపోయింది. సింహాచలంలో ఈ మధ్య దేవస్థానం ఎఇఓ కృష్ణమాచారి వ్యవసాయ భూమిలో ఫెన్సింగ్ వేసుకున్న మాజీ శాసనసభ్యుడు కర్రి సీతారాం ముందే దాడులకు దిగారు. ఆ రోజే లీడర్ దినపత్రిక 'కృష్ణమాచారి హల్‌చల్ – గార్డులతో దాడులు' అంటూ రాసిన కథనమే నిజమయ్యింది. న్యాయం గెలిచింది. కర్రి సీతారాంకే అండగా నిలిచింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులనే కొనసాగిస్తూ, రైతే 2.5 ఎకరాలలో వ్యవసాయం చేసుకోవచ్చునంటూ పేర్కొంది. వేరే వారికి బదలాయించకూడదని పిటీషనర్ కర్రి సీతారాంకు స్పష్టం చేసింది.

వివరాలలోకి వెళితే.. 1996 దేవస్థానానికి ఇచ్చిన రెవెన్యూ పట్టా ప్రకారము అడవివరం గ్రామానికి చెందని సర్వే నెం. 13ఎ5లో చిల్లా అప్పలనర్సయ్యకు చెందిన 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉండేది. చిల్లా అప్పలనర్సయ్య తోట ప్రక్కనే లోగిశ పైడన్నకు కూడా 14 ఎకరాల భూమి వుంది. లోగిశ పైడన్నకు చెందిన భూమి వ్యవహారం జిల్లా కోర్టులో అప్పట్లో 14 ఎకరాలకు గాను సుమారు 10 ఎకరాలు వారి ఆధీనంలో ఉంచుకుంటూ దేవస్థానానికి 4 ఎకరాలు వదలు వదిలేస్తూ ఉత్తర్వులు న్యాయస్థానం ఇచ్చినట్లుగా తెలిసింది. ఈ నేపథ్యంలో చిల్లా అప్పలనర్సయ్యకు చెందిన 5 ఎకరాలు కూడా కొబ్బరి, జీడిమామిడి తోటలు వుండేవి. ఆ సమయంలో అప్పటి దేవస్థానం అధికారులు ఆ భూమిపై కూడా 1980లో కోర్టులో కేసు వేయగా, అప్పలనర్సయ్య హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం అక్కడి పూర్వాపరాలను పరిశీలించి 1981లో సింహాచలం దేవాస్థానం న్యాయవాది, దేవాదాయ శాఖ, అప్పటి ట్రస్టు బోర్డు ద్వారా సెటిల్‌మెంట్ చేసుకున్నారు. సర్వే నెం. 13 ఎ 5లో అప్పలనర్సయ్యకు చెందిన 5 ఎకరాలలో 2.5 ఎకరాల భూమిని దేవస్థానానికి వదిలేసి, మిగతా 2.5 ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, అనుభవించే హక్కును న్యాయస్థానం ఉత్తర్వులలో పేర్కొంది. ఆనాటి నుండి అప్పలనర్సయ్య కుటుంబ సభ్యులే పంటలు పండించుకుంటున్నారు. అప్పలనర్సయ్య మరణానంతరం ఆయన భార్య 1999లో భీమిలి మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారామ్‌కు తన 2.5 ఎకరాల భూమిని అమ్మేశారు. అప్పటి నుంచి అందులో కర్రి సీతారాం కొబ్బరి మొక్కలు వేసి సాగు చేసుకుంటున్నారు. ఈ మధ్య హుద్ హుద్ తుపాను కారణంగా పంట పొలాలు, కొబ్బరి మొక్కలు, జీడిమామిడి తోటలు ధ్వంసం అయ్యాయి. దాంతో సింహాచలం దేవస్థానం అధికారులు ఇదే ఇ.ఓ. రామచంద్రమోహాన్ హయాంలో పంచగ్రామాలలో వ్యవసాయ భూమిలో పంట పండించుకోడానికి మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో అనేక మంది రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. సాక్షాత్తూ ఇ.ఓ. కార్యాలయానికి కూతవేటు దూరంలోనే సుమారు 30 ఎకరాల భూమిని చదును చేసుకొని, ఫెన్సింగ్ వేసుకోడానికి అనుమతినిచ్చిన ఇ.ఓ రామచంద్రమోహన్, కృష్ణమాచారులు కర్రి సీతారాం భూమిలో ఓవరేక్షన్ చేస్తూ, పచ్చని భూమిలో దౌర్జన్యానికి పాడిగట్టి, దుర్భాషలాడుతూ యుద్ధభూమిని తలపించే విధంగా ఫెన్సింగ్‌ను, పూరిపాకను ధ్వంసం చేశారు. అంతే కాకుండా తిరిగి కర్రి సీతారాంపై భూ కబ్జాదారుడనీ, కృష్ణమాచారిపై హత్యాయత్నం చేశాడనీ, అధికారులపై దౌర్జన్యం చేశాడంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు కూడా చేశారు.

అసలు న్యాయ స్థానం 20 ఏళ్ళ క్రితం ఇచ్చిన ఉత్తర్వుల తరువాత, అప్పటి నుండి సింహాచలం దేవస్థానం డీసీబీ లెక్కల ద్వారా లోగిశ పైడన్న, చిల్లా అప్పలనర్సయ్యకు చెందిన తోటలు, భూములు అనే పేరుమీదనే వేలం వేశారు. అంతేకాక వారికి చెందిన 10 ఎకరాలు, 2.5 ఎకరాలు అని వివరించకుండా సర్వేనెం. 13ఎ5లో వారికి చెందిన 14 ఎకరాలు, 5 ఎకరాలు అంటూ వేలం వేస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను కూడా ధిక్కరిస్తూ వస్తున్నారు. 2015 నుంచి 2017 వరకూ కర్రి సీతారాంపై ఇ.ఓ. రామచంద్రమోహన్, కృష్ణమాచారి కక్ష సాధింపు చర్యతో చిల్లా అప్పల నర్సయ్యకు చెందిన భూమికి సంబంధించి 5 ఎకరాలు అంటూ వేలం వేశారు.

ఎలాగైనా మరోసారి కర్రిసీతారాంను అణగదొక్కాలనే దురుద్దేశంతో ప్రస్తుతం వ్యవసాయం చేసుకుందామనే ఆలోచనతో భూమిని దున్నుకుంటూ వుంటే.. రెండు నెలలుగా పనిచేసుకుంటూ వుండగా ఎవరో చెప్పిన పుకార్లను ఆసరాగా తీసుకొని.. అక్కడ ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఎటువంటి ఆధారాలు లేకపోయినా, కక్ష సాధింపు ధోరణితో దున్నిన పొలాన్ని సైతం ధ్వంసం చేసి, కర్రి సీతారాం ఆస్తులను ధ్వంసం చేశారు. కృష్ణమాచారి ఆగడాలను అక్కడే ఉన్న సీతారాం అడ్డుకోబోతే ఒక మాజీ గౌరవ శాసనసభ్యుడు అని కూడా చూడకుండా గార్డులు, దేవస్థానం సిబ్బందించే పక్కకు ఈడ్చేసి తను అనుకున్నది పూర్తి చేశారు. మరో పక్క ఇ.ఓ. రామచంద్రమోహన్ కూడా ఒకపక్క అన్నవరం దేవస్థానంలో అవినీతి కేసులలో ఆరోపణలు ఎదుర్కొంటూ, ఇక్కడ కూడా అదే తరహా అవినీతి పనులు చేస్తూ.. తనవారికొక న్యాయం పగవారికి మరో న్యాయం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ముడసర్లోవ నుండి గణేష్ నగర్ వరకు సర్వే నెంబర్ 275 గ్రీన్ బెల్ట్ ఏరియాలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరగకూడదనే నిబంధనలు వున్నా, భారీ భవంతులు అక్రమ నిర్మాణాలకు అనుమతులనిస్తూ.. కోట్లాది రూపాయల అప్పన్న ఆస్తులను కొల్లగొట్టారు. ఒక పక్క మంత్రులు, ఎమ్మెల్యేల సిపార్సు లెటర్‌లను ఆసరాగా చేసుకొని అనుమతులు మంజూరు చేశారు. పేద వాడు పూరిపాక స్థానంలో రేకుల షెడ్డు వేసుకున్నా, రైతు వ్యవసాయం భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నా.. ఇ.ఓ.. కోట్లాది రూపాయల భూమిని కాపాడానంటూ పత్రికలో ప్రకటనలు ఇచ్చుకుంటూ 4 ఏళ్ళుగా ఇక్కడే తిష్టవేశారు. ఇంకో పక్క సింహగిరిని దివ్యక్షేత్రం చేస్తానంటూ, కట్టడాలు ఇతర కాంట్రాక్టులను తన అనుయాయులకు ముట్టజెపుతున్నారనే ఆరోపణలు కూడా బలంగా వినపడుతున్నాయి. .

హనుమంత వాక వద్ద ఒక ప్రైవేటు వ్యక్తికి చెందిన కొంత స్థలంలో దేవస్థానానికి 200 గజాల వరకు వుంది. ఆ వ్యక్తి దేవదాయ శాఖలో పైరవీలు జరిపి, అప్పటి రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి ద్వారా ఒక లెటర్ తెస్తే ఇదే ఇ.ఓ. రామచంద్రమోహన్ ఆ 200 గజాల భూమి ఆయన తీసుకోవడానికి అదే 200 గజాల స్థలాన్ని వేరొక చోట తీసుకోడానికి అనుమతినిస్తూ, భారీ అవినీతికి పాల్పడ్డారు. అసలు ఎవరు చెప్పినా, ఒక ప్రైవేటు వ్యక్తికి చెందిన భూమి విషయంలో ఏదైనా బదలాయింపు జరగాలన్నా, దేవస్థానం భూ వివాదం హైకోర్టులో వుండటం వలన వారి అనుమతితో మాత్రమే చెయ్యాలి. అదీ కూడా ఒక వేళ దేవాదాయ నుంచి అనుమతులు వచ్చినా, ఇ.ఓ దాని మీద క్లారిఫికేషన్ రాసి, ఈ వ్యవహారం కోర్టులో ఉందని తెలపాలి. కాని అటువంటిదేమీ లేకుండా పై అధికారుల ఒత్తిడికి తలొగ్గి బదలాయించేశారు. అంతే కాదు సాక్షాత్తు సీఎం పేషీలో తన బంధువుల వున్నారని, నన్ను ఎవరూ ఏమీ చేయలేరని ఇ.ఓ. చెప్పుకుంటున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఏదేమైనా సర్వేనెం 13ఎ5లో తనకు న్యాయమే అండగా నిలిచిందని, నన్ను నా పరువును బజారుకు ఈడ్చి, నా భార్యను అక్కడ ఉన్న గిరిజనలను సైతం దుర్భాషలాడిన కృష్ణమాచారిపై తాను కూడా కేసులు పెడుతున్నట్లు కర్రి సీతారాం అంటున్నారు. ఇక్కడ మరొక విషయమేమిటంటే సర్వే నెం. 13ఎ5లో ఉన్న లోగిశ పైడన్న, చిల్లా అప్పలనర్సయ్యకు చెందిన భూమి అంటూ గతంలో వేసిన ప్రకటనలను ప్రస్తుతం తప్పించి ఒక్క సర్వే నెంబరు మాత్రమే వేస్తూ పేపరు ప్రకటన ఇవ్వడంపైనే అధికారుల అనాలోచిత దుర్బుద్ధి మరోసారి బైటపడింది.

ఎస్.ఎల్. నెం. 252/2016-సీ-స
తేది : 6-02-2018

జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీమతి జుజ్జివరపు సుజాత, భర్త శామ్యూల్ ఈ క్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము (చ. మీటర్లు)
వాల్తేర్ వార్డు	42/1A1	69.19 (చ.మీటర్లు)

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్, మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి.శ్రీజన, జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము, విశాఖపట్నం

పైడి జైరాజ్ తెలుగోడు కావడం మన అదృష్టం

(మొదటిపేజీ తరువాయి)

పైడి జైరాజ్ ప్రస్థానం డాక్యుమెంటరీ చిత్రప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శి అడపాల శ్రీనివాస్ పాల్గొని ప్రదర్శన వీక్షించారు. ఆయనతో పాటు అతిథులుగా పి. బాబివర్ధన్, వై.ఫి.సొ అధ్యక్షుడు ఏయూ ఆచార్యులు పి. విశ్వనాథం, రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ ఎడిటర్ వి.వి.రమణ మూర్తి హాజరైయ్యారు. ఈ సందర్భంగా బాబీ వర్ధన్ మాట్లాడుతూ సినిమా రంగంలో గిన్నిస్ రికార్డు సాధించి, 1980లో భారతప్రభుత్వం ఆయనకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందించిందన్నారు. 11 మూకీ చిత్రాలులతో పాటు 170 చిత్రాల్లో నటించి విశేష అభిమానాన్ని సంపాదించుకున్న ఘనుడని కొనియాడారు. కళను కళ కోసమే తప్ప వ్యాపరంగా ఏనాడు చూడని వ్యక్తిఅని అన్నారు. 6 సినిమాలకు దర్శకత్వం కూడా చేశారని చెప్పారు. ఈయన ప్రేరణతోనే సమీకపూర్, రాజ్‌కపూర్ , సంగీత దర్శకుడు నవషార్ లాంటి వ్యక్తులు సినీరంగంలో పరిచమయ్యారన్నారు. లీడర్ ఎడిటర్ రమణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి గొప్ప ప్రదర్శన నవ నటీనటులకు, సినీరంగంలో ఔత్సాహికులకు ఎంతో ఆదర్శంగా వుంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇటువంటి డాక్యుమెంటరీను చిత్రీకరించిన పొన్నం రవీచంద్రను అభినందిస్తున్నానని చెప్పారు. వక్తలు మాట్లాడుతూ డాక్యుమెంటరీ అనేది వ్యక్తి యొక్క జీవన చరిత్ర యథాతదంగా చూపించడమని ఆ విధంగా ఇటువంటి గొప్ప వ్యక్తి డాక్యుమెంటరీ తీయడం ఆనందంగా వుందని డాక్యుమెంటరీ నిర్మాత, దర్శకుడు పొన్నం రవీచంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయనతో పాటు దర్శకులు చేతన్ కత్తి, సమర్పకురాలు రాధిక రెడ్డి, సినిమాటోగ్రాఫర్ తిరుపతి వైజాగ్ ఫిలిం సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడలో దుర్గాలమ్మ ఆలయం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్సవాలను ఆలయ అధికారులు, పాలకవర్గం నిర్వహిస్తున్నారు. అయితే పండుగ సందర్భంగా కూడా ఆలయానికి కనీసం రంగులు వేయకపోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించే శివరాత్రి మహోత్సవాల సందర్భంగా కూడా ఆలయాన్ని ముస్తాబు చేయకపోవడం శోచనీయమని స్థానికులు, భక్తులు వాపోతున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, అన్నదానం ఏర్పాట్లు చేయడం ఆనవాయితీ అని, కాని ఇప్పుడు పరిస్థితులు దానికి భిన్నంగా వున్నాయన్నారు. అన్నదానం కూడా కూడా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారులు నిర్లక్ష్యంతో పాటు, ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిని నియమించటమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. అసలు ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిని పాలకమండలి చైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నిస్తున్నారు. కోదూరి చిట్టిబాబు గౌరవ, రూప వంటి వారు ఆలయ ట్రస్ట్ చైర్మన్‌లుగా ఉన్న కాలంలో దుర్గాలమ్మ ఆలయం దేదీప్యమానంగా వెలుగొందేదని, వార్షిక మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేవారన్నారు. సరైన నాయకత్వం లేకపోవడం వల్ల దుర్గాలమ్మ ఆలయానికి ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

దుర్గాలమ్మ ఆలయానికి ఒక్క పూర్ణామార్కెట్ ప్రాంతం నుంచే కాక చుట్టు ప్రక్కల నుంచి వేలాది మంది భక్తులు వస్తూంటారు. పేద వారి నుంచి ధనికులు వరకు వారికి తోచినంత కానుకల రూపంలో అమ్మవారి సమర్పిస్తారు. ఆదాయం బాగానే వస్తుంది. అయితే పండుగ రోజు కూడా అమ్మవారి ఆలయానికి కనీసం రంగులు కూడా వేయకపోవడం శోచనీయం.

ఖబడ్దార్.. పవన్‌కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాలు కావస్తున్నా గిరిజనులు ఇంకా అంధకారంలోనే జీవిస్తున్నారని, ఊటనీరే తాగుతున్నారన్నారు. గిరిజన వనరులైన బాక్సైట్, కాఫీ వంటి వాటిపై ప్రభుత్వం ఆదాయం చేసుకుంటూ గిరిజనుల హక్కులు కాలరాయాలనుకునే ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమన్నారు. 32 ఉపకులాలున్న గిరిజనులంతా కలిస్తే రాష్ట్రంలో కేవలం 32 లక్షల మంది వున్నారని, ఒక్క బోయులు, ఒక్క మత్స్యకారులు ఒక్కొక్క కులం వారు 40లక్షలు పైగా వున్నారని అలాంటి కులాల్ని ఎస్టీల్లో చేరిస్తే సహించేది లేదన్నారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుండా.సురేంద్ర మాట్లాడుతూ గిరిజన కేటగిరీలో తప్ప ఓపెన్ కేటగిరిలో గిరిజనులకు ఒక్క ప్రజాప్రతినిది సీటైనా కేటాయిందారా? ఏ కమిటీ అయినా గిరిజనుల నిర్ణయాన్ని తీసుకుందా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక్క గిరిజన ప్రజాప్రతినిది కూడా లేకుండా అసెంబ్లీ తలుపులు మూసుకుని గిరిజన హక్కులు కాలరాసే తీర్మానాలు తయారు చేసి కేంద్రానికి పంపడం వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మత్సరాజు బాలరాజు, పసుపులేటి బాలరాజు, ఎం. మణికుమారి, ఎంఎల్‌సీ గుమ్మిడి సంధ్యారాణి, ఎంఎల్ఏలు గిడ్డి ఈశ్వరి, కిడారి.సర్వేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొప్పుల రామారావు అధికసంఖ్యలో గిరిజన మేధావులు పాల్గొన్నారు.

16నుంచి సాధు పరిషత్ మహాసభలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 16నుంచి 18వరకు అఖిలాంధ్ర సాధు పరిషత్ మహాసభలు నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షుడు, జగద్గురు పీఠం, శ్రీలలితాంబిక పీఠం సంస్థాపకులు సంపూర్ణానందగిరి స్వామి తెలిపారు. ఈ మహాసభలు ఎంవీపీ కాలనీలో గల టీటీడీ కల్యాణమండంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే శివరాత్రి రోజున ఆశ్రమంలో 108మంది దంపతులు 108 కళశాలతో పాలాభిషేకాలు నిర్వహించనున్నామని తెలిపారు.

స్వచ్ఛత కోసం

యువత స్ఫూర్తిగా తీసుకోవాలి : మంత్రి గంటా

సైకిల్ ర్యాలీ





దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మానవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనువాసురావు అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి నిర్వహించిన సైకిల్ ర్యాలీను ఆయనతో పాటు జేసీ సృజనా జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ దేశంలోనే ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, సంవత్సరపాటు నిర్విరామంగా ఎక్కడ వున్న స్వచ్ఛభారత్ నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్న అదారి కిషోర్ కుమార్‌ను అభినందిస్తున్నానని వెల్లడించారు. జేసీ సృజన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ అనేది రాజకీయపార్టీలకు అతీతంగా అందరు కలిసి నిర్వహించాల్సిన కనీస బాధ్యతఅని అన్నారు. మనస్సులో స్వచ్ఛత వుంచుకుని బయట కూడా స్వచ్ఛత పాటించి మహాత్మగాంధీ ఆశయాలు, ప్రధానీ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన స్వచ్ఛభారత్‌ను పాటిస్తూ పరిశరాలను పరిశ్రుభ్రంగా చేసుకోవాలన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి సైకిల్ ర్యాలీ ప్రారంభించి గురుద్వార్ వరకు వెళ్ళి తిరిగి రామాటాకీస్ మీదుగా తిరిగి ప్రారంభస్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు.ఈ మేరకు కిషోర్ కుమార్ ర్యాలీలో పాల్గొనవారితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు అదారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేందుకు తాను చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం 365 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలియజేశారు. మహాత్మగాంధీ అన్నట్లు దైవత్వం కన్నా స్వచ్ఛ త మిన్న అనే నినాదాన్ని ప్రధానీ నరేంద్ర మోడీ తీసుకుని దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ పేరుతో ఉద్యమాన్ని తలపెట్టారన్నారు. ఈ ఉద్యమం పెద్దల నుండి ఈ రోజు పిల్లల వరకు ప్రతీ ఒక్కరు స్వచ్ఛత కోసం వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రపంచ దేశాల్లో పోటీపడుతున్న భారతదేశం మరో నాలుగేళ్ళలో క్లీన్‌కంట్రీగా పేరొందుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. నేడు విశాఖకు ప్రథమ స్థానం రావాడానికి ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు, చిన్నారులు సైకిళ్ళ ర్యాలీలో పాల్గొ నడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పృధ్వీ రాజ్, పులుసు జనార్ధన్, పీవీ నారాయణ, కళాశాల ఛైర్మన్ డాక్టర్ శ్రీను వాస్, బీజేవైఎం నగర ఉపాధ్యక్షుడు పేరి శ్రావణ్ కుమార్, కాం గ్రేసుల చంద్రరావు, చిరంజీవి, వెంకటేష్, బాలజీ, సుధా, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ వాటాలు అమ్మితే

ప్రతిఘటన తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న జె. అయోధ్యరాము

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్టీల్‌ప్లాంట్ వాటాలు అమ్మితే ప్రతిఘటన తప్పదని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జె.అయోధ్యరాము హెచ్చరించారు. జగదాంబ దరి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో వాటాలు అమ్ము తామని ప్రభుత్వం ప్రకటించిదన్నారు. అంతేగాక ప్లాంట్‌లో వాటాలు అమ్ము దానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చిందని సీఎండీ కూడా ప్రకటించినట్లు పత్రికల్లో వార్తలు వెలువడ్డాయన్నారు. దీన్నిబట్టి స్టీల్‌ప్లాంట్‌లో వాటాల అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు భావిస్తున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో వాటాలు అమ్మే ఎటువంటి ప్రయత్నానైనా సిఐటియు త్రిప్పికొడుతుందని హెచ్చరించారు. ఒక్క శాతం వాటాను కూడా అమ్మనీయబోమని స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం రూ.4890 కోట్లేనని, కానీ స్టీల్‌ప్లాంట్ నేటివరకు ప్రభుత్వానికి రూ.36,000 కోట్లు చెల్లించిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉన్నందువల్లనే విశాఖ రాష్ట్ర ఆర్థిక రాజధానిగా భాసిల్లుతోందని, గాజువాక ప్రాంతం రాష్ట్రంలోనే అత్యంత తలసరి ఆదాయం కలిగిన నియోజకవర్గంగా ఉందన్నారు. ప్లాంట్‌పై ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల మంది బ్రతుకుతున్నారన్నారు. ఇంతకీలకమైన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయాలని చూస్తే సంహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంలో చొరవ తీసుకుని, స్టీల్‌ప్లాంట్ వాటాలు అమ్మకుండా అడ్డుకోవాలన్నారు. తమిళనాడులోని సేలం, బెంగాల్ లోని ' ఇస్కో ' తదితర ప్లాంట్‌లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే అండగా నిలబడ్డాయని గుర్తుచేశారు. అందుకే అవి ప్రభుత్వ రంగంలో ఉండడమే కాకుండా విస్తరణ కూడా జరిగాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని అతి పెద్ద కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, రాష్ట్ర ప్రజల పోరాటాల ఫలితంగా సాక్షాత్కరించిన స్టీల్‌ప్లాంట్‌ని రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఎస్.రామారావు, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

47వ రోజుకు చేరుకున్న

మత్స్యకారుల దీక్ష

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రభుత్వం దిగొచ్చి మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు తమ దీక్షను కొనసాగిస్తామని మత్స్యకార నాయకులు, మాజీ కార్పోరేటర్ బుద్దా నీలకంఠం అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 47వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు నినాదాలు చేసి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం దాప కిందనీరులా వ్యవహరించడం సరికాదన్నారు. గంగపుత్రులపై చులకనగా చూస్తే సహించేది లేదని అన్నారు. టీడీపీ, బీజేపీ పార్టీలు కలిసి తమ ప్రాంతాల్లో ఎన్నికల ముందు ప్రచారాలు చేసి ఓట్లు దక్కించుకుని అధికారం చేపట్టారన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్చుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక వెన్నుచూపడం సరికాదన్నారు. ఇప్పటికైన ఎస్టీజాబితాలో చేర్చేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, కొ ఆర్డినేటర్ మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, వైసీపీ నాయకులు కోలా గురువులు, గరికిన గౌరి, పేర్లవిజయచంద్ర, లండా ప్రకాష్, చెన్నా అప్పారావు, చొక్కా బాస్కరరావు, దౌడపల్లి దాసు, యర్రయ్య, షణ్ముకరావు, గండిపల్లి రామకృష్ణ, పి. వాసు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరహార దీక్షలో పాల్గొన్న మత్స్యకార నాయకులు

నమ్మించి నట్టేటముంచారు


200కోట్లు చెల్లించాం
ఫ్లాట్లు ఇవ్వడంలేదు
శ్రీరాం ప్రోపర్టీస్ భాదితులు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: నగరంలో సెలబ్రిటీ టవర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న శ్రీరాంప్రోపర్టీస్ సంస్థ 600మంది కష్టమర్ల నుంచి సుమారు 200కోట్లు దోచుకుని నిర్ణీత సమయానికి ఫ్లాట్లు అందచేయకుండా, నిర్మాణపనులు ఆపేసి, నిదుల్లేవని చెతులెత్తేశారని భాదితులు వాపోయారు. ఆదివారం స్థానిక హెూటల్లో వీరంతా సెలబ్రిటీటవర్స్ ఎలాటీస్ అసోసియేషన్ పేరిట200మంది భాదితులు సంఘంగా ఏర్పడి ఒక్కచోట చేరి మీడియా సమావేశం ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు బడా.రమేష్ మాట్లాడుతూ ఎండాడ వద్ద 675 ఫ్లాట్లును నాలుగు టవర్లు 18 ఫ్లోర్లులో శ్రీరాం ప్రోపర్టీస్ నిర్మాణం చేపట్టిందన్నారు. 2014 సంవత్సరానికి ఫ్లాట్లు అందిస్తామని ఒప్పందం రాసుకుని ఇప్పటికీ ఇంకా ఫ్లాట్లు ఇవ్వలేదన్నారు. బాదితులంతా 80శాతం పైగా నగదు చెల్లించారని, కింతమందినుంచి 100శాతం ఫుల్ అండ్ ఫైనల్ నగదు తీసుకుని రిజిస్ట్రేషన్ కూడా చేశారన్నారు. కాని ఇంతవరకు ఫ్లాట్లు ఇవ్వలేదన్నారు. తక్షణమే తమఫ్లాట్లు తమకు ఇవ్వకపోతే వుడా,జీవీఎంసీలకు ఫిర్యాదుచేయడం, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి సమస్య తెలుపుతామన్నారు. కార్యదర్శి విజయశేఖర్ మాట్లాడుతూ ఉన్న అస్తులమ్మి, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఈఎంఐ లు కట్టలేక, ఇంటి అద్దెలు చెల్లించలేక స్వంత ఇల్లు స్వాదీనం అవ్వక తీవ్ర మనోవేధన చెందుతున్నామన్నారు. ఫ్లాట్లు ఇస్తారో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. బెంగుళూరు ప్రధాన కార్యాలయానికి వెళ్ళి సమస్యను వివరిస్తామన్నారు. నిధుల్లేక పనులు ఆపేశాం అని ఇక్కడి సిబ్బంది చెప్పడం అనేక అనుమాలనాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే బాదితులకు న్యాయం చేయాలన్నారు. ఈమీడియా సమావేశంలో అధికసంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న శ్రీరాం ప్రోపర్టీస్ బాధితులు

37వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం



కార్యక్రమంలో మాట్లాడుతున్న గంకల

కంచరపాలెం, న్యూస్‌లీడర్: జీవిఎంసీ 37వ వార్డులో శ్రీనివాసనగర్‌లో ఆ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. అదివారం ఉదయం నుండి శ్రీనివాసనగర్‌లో పర్యటించారు. ముందుగా తారకరామరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ ప్రాంతంలో వున్న సమస్యలపై అక్కడ ప్రపజలను అడిగి తెలుసుకుని ట్యాబ్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. వార్డులో ఎటువంటి సమస్యలున్నా తన వద్దకి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని గంకల అప్పారావు వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం మద్దతు ఇవ్వాలని కోరారు. ముందుగా వార్డులో ఆయనకు మహిళలు పూలదండులు వేసి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. తనపై నమ్మకం వుంచి టీడీపీకి మద్దతు ఇస్తూ ఇంతటి అభిమానం చూపిస్తున్న మహిళలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ కార్యదర్శి అవాల నారాయణ స్వామి, రొంగలి మహేశ్వరరావు, సిరసపల్లి సత్యన్నారాయణ, చంటి, పద్మ, వెంకటలక్ష్మి, శకుంతుల, కుమార స్వామి, యాదగిరి, గుమ్మడి కుమారి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆరాధ్య గాయకుడు ఘంటసాల

బీచ్‌రోడ్‌లో వర్ధంతి సభ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తెలుగు ప్రజల ఆరాధ్య గాయకుడు ఘంటసాల అని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం ఆర్.కె.బీచ్ రోడ్డులోని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘంటసాల 44వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి వీనులవిందైన గీతాలు ఆలపించి మెప్పించిన మహా గాయకుడు ఘంటసాల అని అభివర్ణించారు. ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడిగా సాక్షాత్తూ తిరుమలేశుని మెప్పించి అన్నమయ్య, పోతన, రామదాసు వంటి తర్వాత స్థానం ఘంటసాలకే దక్కుతుందన్నారు. వుడా మాజీ ఛైర్మన్ డా॥ ఎస్.ఎ.రెహమాన్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఘంటసాల పాటలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్.కె. మహంతి అధ్యక్షత వహించగా, వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు సారథ్యం వహించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి జాలాది విజయ, వివిధ సంఘాల ప్రతినిధులు నందూరి రామకృష్ణ, పల్లా వెంకటేష్ మాస్టారు, బొమ్మిడి సత్యనారాయణ, పి.శ్యామ్ సుందర్, ఎ.నర్సింగరావు, కె.సత్యనారాయణ, ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, అమ్మాజిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఘంటసాల విగ్రహానికి మంత్రి గంటా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పూర్తిస్థాయి రైల్వేజోన్ ప్రకటించాలి

వైసీపీ 11వ వార్డు అధ్యక్షుడు హేమంత్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌కు రావాలసిన ప్రత్యేకహోదా, పూర్తిస్థాయి రైల్వేజోన్, ఇతర హామీలు నేరవేర్చకపోతే మరోతెలంగాణ ఉద్యమం ఆంధ్రాలో చవిచూస్తారని వైసీపీ 11వ వార్డు అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రత్యేక రైల్వేజోన్ ప్రకటించాలని కోరుతూ ఆదివారం గురుద్వార్ జంక్షన్ దరి మోకాళ్ళతో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చే కెకె లైన్ విడిచి జోన్ ఇస్తామంటే సరికాదని పూర్తిస్థాయి జోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు తోటి జోన్ పెడతామంటే ఊరుకొనేది లేదన్నారు. అలాగే రైల్వే విడిభాగాల పరిశ్రమలను విజయనగరం, శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలన్నారు.ఉత్తరాంధ్రలో ప్రత్యేక రిక్యూమెంట్ విభాగం నెలకొల్పాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నిధులు, ప్రత్యేక ప్యాకేజీ, తదితరవాటిని మార్చి5న జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రకటించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర విద్యార్థి నాయకుడు శ్యామ్ సుందర్, వైసీపీ వార్డు నాయకులు సనపల తిరుపతి, రమేష్, కృష్ణ, సాయి, పప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



భిక్షాటన చేస్తున్న నాయకులు


ప్రేమికుల రోజు నిషేధించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రేమికుల రోజును నిషేదించి భారత సంస్కృతిని కాపాడాలని జన జాగరణ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.వాసు డిమాండ్ చేశారు. ప్రేమికుల రోజును నిషేధించాలని కోరుతూ జనజాగరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం వుడా సెంట్రల్ పార్కు వద్ద గోడపత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున తాత్కాలికంగా క్లబ్‌ల్లో, పార్కుల్లో ప్రేమ అంటూ విచ్చలవిడిగా శృంగార కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. దీనివల్ల సనాతన భారతీయ సంస్కృతి దెబ్బతింటుందన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పం దించి ప్రేమికుల రోజును నిషే ధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతి నిధులు టి.దుర్గాప్రసాద్, సంజీవరెడ్డి, అనుదీప్, దామోదరగుప్త, తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న జనజాగరణ సమితీ

అబ్బుర పరచిన చిన్నారుల విజ్ఞాన ప్రదర్శన



ఆరిలోవ, న్యూస్‌లీడర్: మూడవ వార్డు సంజయ్ గాంధీ కాలనీ స్మార్టు కిడ్స్ స్కూలు లో ఆదివారం ఉదయం జరిగిన విజ్ఞాన వీచికలు నాలెడ్జి ఫెయిర్ లో విద్యార్థుల ప్రదర్శన అబ్బురపరిచింది. చిన్నారుల చేతులలో రూపు దిద్దుకున్న వివిధ నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శన లో జూ పార్క్ , హాస్పిటల్, బ్రాట్స్ రోడ్ , ఫ్లై ఓవర్, వివిధ దేశాల నాణేలు, పర్యావరణం, స్మార్టు సిటీ, ప్రార్ధన మందిరాలు, ఇగ్లూ , ఫ్రూప్స్, సి అనిమల్స్ , రైల్వే స్టేషను , అగ్ని పర్వతం,వాటర్ ప్యూరీఫైర్ , బాంక్, దుఖాణాలు, సిగ్నలింగ్, వివిధ ప్రాంతాల ఆహార పదార్థాలు, తీయ జందాలు నమూనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకర్షించాయి. విద్యాసంస్థ అధినేత .వి.కిషోర్ బాబు, ఉపాధ్యాయుల పర్యా వేక్షలో జరిగిన ప్రదర్శనలో విశేష సంఖ్యలో తల్లి తండ్రు లు విద్యార్థులు హాజరయ్యారు.

ప్రతిభను గుర్తించడమే లక్ష్యం

జెషన్‌అలీ అకాడమీ వ్యవస్థాపకుడు జెషన్ అలీ



సమావేశంలో మాట్లాడుతున్న జెషన్ అలీ

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రతిభగల యువతను ప్రోత్స హించి ప్రభుత్వసహకారంతో చేయూత నివ్వడమే తన లక్ష్యమని జెషన్‌అలీ అకాడమీ వ్యవస్థాకుడు జెషన్ అలీ తెలిపారు. ఆదివారం విశాఖ ఆఫీసర్స్ క్లబ్ లో స్పోర్ట్సు అథారటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జెషన్ అలీ అకాడమీ సంయుక్తంగా విశాఖజిల్లా స్పోర్ట్సు అథారటీ ఆధ్వర్యంలో జిల్లాఅధికారి జూన్‌గేలీపర్యవేక్షణలో టెన్నీస్ టోర్నమెంటు,కోచ్ వర్కుషాపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులను గుర్తించి ప్రభుత్వ ఖర్చుతో బెంగుళూరులో శిక్షణ ఇస్తామన్నారు. ఈశిక్షణా కాలంలో అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే వెచ్చిస్తుందన్నారు. 2017లో ఏపీ ప్రభుత్వం సరికొత్త క్రీడా పాలసీ తెచ్చిందని దీనిద్వారా పేద పిల్లలకు క్రీడల్లో ప్రోత్సాహాన్నిస్తుందన్నారు. ఈశిక్షణలో 12నుంచి 16సంవత్సరాల వయస్సుకలిగిన వారికి మాత్రమే శిక్షణతీసుకునే అవకాశముందన్నారు. ర్యాంకింగ్ బట్టి ప్రతిభను గుర్తిస్తామన్నారు. ఒక్కసారి నైపుణ్యం కనబరిచి, ఎన్నికైన వారికి 10సంవత్సరాల వరకూ ఉచితశిక్షణ ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో జాతీయాటగాడు అక్తర్ అలీ, ఏపీ టెన్నీస్ అసోసియేషన్ కార్యదర్శి రాంకుమార్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: స్వచ్ఛభారత్ సర్వేక్షణ్ పోటీలలో విశాఖ నరగంలో ప్రథమ స్థానంలో వుంచేందుకు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రెండు రోజులపాటు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని స్వచ్ఛభారత్ అంబాసిడర్ సింబాయసిస్ సంస్థ అధినేత ఓ. నరేష్ తెలియజేశారు. మద్దిలపాలెం సీఎంఆర్ సెంటర్‌లో పలు సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదానం శిబిరం రెండోవ రోజు ఆదివారం కొనసాగింది. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ రక్తదానంపై స్వచ్ఛందంగా ముందుకు రావాడం అభినందనీయమన్నారు. నిన్న జరిగి రక్తదాన శిబిరంలో 180 యూనిట్లు సేకరించడం జరిగిందని, ఈ రోజు సాయంత్రం వరకు 200 యూనిట్స్ వస్తాయని అంచనా వేశారు. విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎంఆర్, సింబాయసిస్, ఫిక్సిల్ రన్, జేసీఐ, వీడీసీ, హాలో వైజాగ్ సంస్థల సంయుక్తంగా పాల్గొన్నాయన్నారు. కమిషనర్ హరినారయణ్ ఇచ్చిన ఆదేశాలు మేరకు విస్తృత ప్రచారం జరుగుతుం దన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

ఐ.ద్వాదశి రా.8:08 వరకు
పూర్వాషాఢ రాత్రి 1:52 వరకు
వర్జ్యం ఉ. 9:37 నుండి 11:26 వరకు
దు.ము: మ. 2-46 నుండి 3-40 వరకు
రా.కా: ఉ. 7-46 నుండి 9-23 వరకు

విశాఖపట్నం

సోమవారం 12-2-2018

భారత్‌కు మాల్దీవులపై పట్టు అవసరం

మాల్దీవులలో రాజకీయ పరిణామాలను రాజకీయ విశ్లేషకులు భారత్, చైనా ప్రఛన్నయుద్ధంగా అభివర్ణిస్తున్నారు. దేశాధ్యక్షుడు యమీన్‌కు చైనా మద్దతు ఉంటే, ప్రతిపక్షానికి భారత్ మద్దతు ఇస్తున్నది. యమీన్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యరాజ్యసమితిలో మద్దతు కూడగడుతున్నది. ఈలోగా యమీన్ తమ ప్రభుత్వానికి మద్దతు కోసం తన మంత్రులను దూతలుగా చైనా, పాకిస్థాన్, సౌదీ అరేబియా దేశాలకు పంపిస్తున్నారు. అంతర్జాతీయ రాజకీయాలు ఎట్లా ఉన్నా, హిందు మహా సముద్ర జలాల్లోని, ఆసియాలోనే అతి చిన్నదైన ఈ సుందర దేశం రాజకీయ కల్లోలంలో కొట్టుమిట్టాడటం విషాదకరం. 2013లో దేశాధ్యక్షునిగా అధికారం చేపట్టిన అబ్దుల్లా యమీన్ క్రమంగా నిరంకుశ అధికారాలు చలాయించడం మొదలుపెట్టారు. సైన్యంపై పట్టుసాధించి, రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు దేశాధ్యక్షుడి అభిమతానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో సంక్షోభం మొదలైంది. ప్రభుత్వ నిర్బంధంలో ఉన్న తొమ్మిది మంది అసమ్మతివాదులను విడుదల చేయాలని, అధికార పార్టీని వీడిన పన్నెండు మంది ప్రజాప్రతినిధుల సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ పన్నెండు మంది మళ్ళా చట్టసభలో ప్రవేశిస్తే, అధికార పార్టీ మెజారిటీ కోల్పోతుంది. సుప్రీంకోర్టు తీర్పును ఆమోదించని దేశాధ్యక్షుడు యమీన్ దేశంలో పదిహేను రోజుల పాటు ఎమర్జెన్సీ విధించారు. ఇద్దరు న్యాయమూర్తులను అరెస్టు చేయించారు. న్యాయస్థానం చుట్టూ బలగాలను మోహరించి, మిగతా న్యాయమూర్తులకు చుక్కలు చూపించారు. దీంతో మిగిలిన న్యాయమూర్తులు సమావేశమై గతంలో ఇచ్చిన తీర్పును వెనుక్కు తీసుకున్నారు. దేశాధ్యక్షుడు యమీన్ చెప్పిందే తీర్పుగా మారిపోయింది. భారత్‌కు మాల్దీవులలో ఎంతోకాలంగా పట్టు ఉన్నది. మాల్దీవులలో గయూం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 1988లో చిన్న తిరుగు బాటు తలెత్తింది. వెంటనే భారత నౌకాదళం రంగంలోకి దిగి తిరుగుబాటును అణచివేసి గయూం ప్రభుత్వాన్ని కాపాడింది. భారత్ తెరవెనుక ఉండి తిరుగు బాటును నిర్వహించి, బహిరంగంగా గయూంను కాపాడిందనీ, ఈ విధంగా ఈ ప్రాంతంలో తన అధికారాన్ని చాటుకున్నదని ఒక అభిప్రాయం ఉన్నది. ఏది నిజమైనా మాల్దీవుల ప్రజలతో భారత్‌కు చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు ఎంతోకాలంగా ఉన్నమాట నిజం. మాల్దీవులు సముద్ర మట్టానికి చాలా తక్కువ ఎత్తులో ఉంటుంది. 2004 డిసెంబర్‌లో సునామీ రావడంతో దేశం నీళ్ళతో నిండిపోయింది. భారత్ విమానాలు, హెలికాప్టర్లతో ఆహార పదార్థాలను సరఫరా చేసింది. 12 వందల దీవుల సముదాయం అయినప్పటికీ, ఈ దేశ విస్తీర్ణం 115 చదరపు మైళ్ళు మాత్రమే. జనా భా నాలుగు లక్షల పై చిలుకు. భవిష్యత్తులో సముద్ర మట్టం పెరిగిపోయి, ఈ దీవుల ఉనికి కే ప్రమాదం వస్తే ఆదుకునేది భారత్ అనే అభిప్రాయం ఉంది. కానీ 2013లో యమీన్ దేశాధ్యక్షుడు అయిన తరువాత చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడు. చైనాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని, బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టులో చేరుతామని ప్రకటించారు. దీంతో భారత్ మాల్దీవులలో శ్రీలంక ప్రయోగం ప్రారంభించింది. గతంలో శ్రీలంకలో రాజపక్సే నిరంకుశ విధానాలను అనుసరిస్తూ, విదేశాంగ విధానంలో చైనాకు అనుకూలంగా మారారు. శ్రీలంకలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, రాజపక్సేను ఓడించడం వెనుక భారత్ హస్తం ఉందనే వార్తలు వచ్చాయి. మాల్దీవులలో కూడా నియంతగా మారిన యమీన్‌ను గద్దె దింపడానికి భారత్ పావులు కదుపుతున్నదనే అభిప్రాయం ఉన్నది. పాకిస్థాన్‌లోని గ్వదర్ రేవును చైనా నిర్మిస్తుంటే, ఇరాన్‌లోని చబహార్ రేవు విస్తరణను భారత్ చేపట్టింది. ఇదే విధంగా ఆఫ్రికాలోని డిజిబౌటిలో చైనా నౌకా స్థావరాన్ని నెలకొల్పింది. భారత్ హిందు మహా సముద్రంలోని సీషెల్స్ అనే చిన్న దేశంలోని అసంప్షన్ అనే దీవిని లీజుకు తీసుకొని నావికా స్థావరం నిర్మిస్తున్నది. అటు మాల్దీవులు, ఇటు సీషెల్స్ చేతిలో ఉంటే సముద్ర మార్గాలపై పట్టు ఉంటుంది. ఈ నేపథ్యంలో చైనా మాల్దీవులపై పట్టు బిగించింది. మాల్దీవులలో చైనా ప్రాబల్యం కొన్నేళ్ళుగా పెరుగుతుంటే మోదీ ప్రభుత్వం ఆలస్యంగా స్పందించడం దౌత్య వైఫల్యంగా విశ్లేషకులు భావిస్తున్నారు. నేపాల్‌లో కూడా భారత్ విధాన లోపం వల్ల ప్రజాభిప్రాయం చైనాకు అనుకూలంగా మారిందనే విమర్శలున్నాయి. గతంలో మాదిరిగా మాల్దీవులలో భారత్ సైనిక జోక్యం చేసుకునే పరిస్థితి లేదు. చైనా ఇప్పటికే మాల్దీవుల పరిణామాలు ఆ దేశ అంతరంగిక వ్యవహారాలని, బయటి జోక్యం వల్ల సంక్లిష్ట పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించింది. సైనిక జోక్యాలు ఫలితాలను ఇవ్వబోవనడానికి గతంలో భారత్‌కు శ్రీలంక అనుభవం ఉన్నది. అమెరికా వంటి దేశమే అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌లలో తంటాలు పడుతున్నది. ఈ నేపథ్యంలో మాల్దీవులలో ప్రజాస్వామ్యం నెలకొల్పాలనే సూత్రబద్ధ వైఖరిని భారత్ ప్రదర్శించడం మంచిది. మాల్దీవులలో ఎన్నికలను నిర్వహించి చట్టబద్ధ పాలన సాగించాలని, న్యాయస్థానం స్వయంప్రతిపత్తిని కాపాడాలని ఐక్యరాజ్యసమితి ద్వారా ఒత్తిడి తేవాలి. మాల్దీవుల ప్రజలతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం దీర్ఘకాలికంగా ఉపయోగకరం.


వారసత్వ ఆస్తిపై హిందూ మహిళలకూ హక్కు



కుటుంబంలో మగపిల్లలతో పాటు ఆడపిల్లలకూ ఉమ్మడి ఆస్తిలో హక్కు ఉంటుందా? ఈ ప్రశ్న అనునిత్యం ఎంతో మందిని వేధిస్తూనే ఉంటుంది. దీనికి సంబంధించి ఎన్నో చట్టాలు, కోర్టు తీర్పులు విస్పష్టంగా ఉన్నా అపుడపుడూ అమలులో ఎదురయ్యే లోపాలతో సహజంగానే అనుమానాలు వస్తాయి. హిందూ, ముస్లిం, క్రైస్తవ మహిళలకు వారసత్వ సంపద హక్కులపై భిన్నమైన చట్టాలున్నందున ఈ గందరగోళం ఎపుడూ ఉండనే ఉంది. తాజాగా హిందూ వారసత్వ చట్టం అమలుకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పెను సంచలనం గానే చెప్పవచ్చు. ఇద్దరు అమ్మాయిలు తమ సోదరులు ఆస్తిలో భాగం ఇవ్వడం లేదంటూ 2002లో పిటిషన్ (గురు లింగప్ప సావడి కేసు) దాఖలు చేశారు. దాన్ని బొంబాయి హైకోర్టు 2007లో తిరస్కరించింది. హిందూ వారసత్వ చట్టాన్ని 2005లో సవరించారు. కనుక దాని కంటే ముందు పుట్టిన వారికి నూతన చట్టం వర్తించదని హైకోర్టు పేర్కొంది. దీనిపై ఆ అమ్మాయిలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జస్టిస్ ఎ కె సిక్రి, జస్టిస్ అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం హైకోర్టు చర్యను తప్పుపట్టింది. హిందూ వారసత్వ చట్ట సవరణలు 2005లో జరిగినా, అంతకంటే ముందు పుట్టిన వారికి సైతం ఈ చట్టం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. దీంతో హిందూ మహిళలందరికీ అవిభాజ్య వారసత్వ ఆస్తిలో తమ సోదరులతో సమాన హోదా దక్కుతుందని సుప్రీం ఈ ఏడాది ఫిబ్రవరి 3న తీర్పు చెప్పింది. ఆడపిల్లలకూ సమాన ఆస్తి హక్కు కల్పిస్తూ 1985 సెప్టెంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 'ఆంధ్రప్రదేశ్ స్త్రీ ఆస్తుల వారసత్వ చట్టం సవరణ-1985' ను తీసుకువచ్చారు. దీంతో హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 29ఎ, 29 బి, 29 సి చేరుస్తూ సవరణ చేశారు. అప్పటికే వివాహం కాని కుమార్తెలకు మాత్రమే వర్తించేలా దీనిని రూపొందించారు. ఈ చట్టం పరిపూర్ణంగా అమలులోకి వచ్చేలోగానే కేంద్ర ప్రభుత్వం హిందూ వారసత్వ చట్టంలోనూ, హిందూ వివాహ చట్టంలోనూ, ఇతర చట్టాల్లో కొన్ని మార్పులు చేయడంతో భిన్నమైన సాంకేతిక అంశాలు ఎదురై, ఈ చట్టం అమలులో కూడా కొన్ని లోపాలు తలెత్తాయి. ఫలితంగా ఈ చట్టం నూరు శాతం ఫలితాలను సాధించలేకపోయింది. ఇటీవలి సుప్రీం కోర్టు ఆదేశాలతో మహిళలు తమ సంక్రమిత వారసత్వ ఆస్తి హక్కును చట్టపరంగా వినియోగించుకునే వీలు కలిగింది. '2005-హిందూ వారసత్వ సవరణ చట్టం' గురించి ఉన్న తీర్పులకు భిన్నంగా గత ఏడాది అక్టోబర్ 16వ తేదీన పూలవతి కేసులో కొత్త తీర్పు వెలువడింది. గత తీర్పులేవీ 'సవరణ చట్టం అమలుకు ముందా? ఆ తర్వాతా?' అన్న విషయాన్ని నిర్ణయించలేదని సుప్రీం అభిప్రాయపడింది. ఈ తీర్పుతో అనుమానాలను సర్వోన్నత న్యాయస్థానం నివృత్తి చేసింది. అమ్మాయిలకు పసుపు-కుంకుమ కింద ఇచ్చిన బహుమతికి రిజిస్టర్డు దస్తావేజులు అక్కర్లేదనే వాదనను చాలా కాలం న్యాయస్థానాలు అంగీకరించినా, రాజ్యాంగ ధర్మాసనం మాత్రం ఈ వాదనలను తోసిపుచ్చింది. అలాంటి సమయాల్లో రిజిస్టర్డు దస్తావేజు ఉండాలనే న్యాయస్థానం చెబుతోంది. కుమార్తె వివాహాది శుభకార్యాలు, భరణాలు ఉమ్మడి కుటుంబం భరించాలన్నది ఒక సంప్రదాయం. కొడుకుల విభజన హక్కులు ఇలాంటి బాధ్యతలకు లోబడే ఉంటాయి. అయితే కూతుళ్లకు ఉమ్మడి ఆస్తిలో సమాన వాటా కల్పించి , భాగస్వామ్యులను చేసిన శాసనాల సంస్కరణల ప్రభావం ఈ సనాతన హిందూ ధర్మం, ఆచారాలపై తీవ్రంగానే చూపుతుందనేది నిస్సందేహం. ఇక్కడ ఇంకో ప్రధాన విషయం తండ్రికి సంబంధించిన వారసత్వ లేదా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూడా సమాన హక్కులు ఉంటాయి. 2005లో కేంద్ర చట్టం వచ్చేసరికి 1985 నాటి రాష్ట్ర చట్టం (ఎన్‌టిఆర్ రూపొందించిన చట్టం) ప్రకారం ఉమ్మడి ఆస్తిలో ఆడపడుచులకు కొడుకులతో సమాన వాటా సంక్రమించింది. ఇక తండ్రి స్వార్జితంలో వారసులుగా కూతుళ్లకు కూడా సమాన హక్కు 1956 చట్ట ప్రకారం ఉంది. ఆస్తితో సంబంధం లేకుండా భార్యకు, మైనర్ లేదా పెళ్లికాని కుమార్తెకు కొన్ని సందర్భాల్లో వితంతువైన కుమార్తెకు కుటుంబ సామాజిక, ఆర్థిక స్థాయి ప్రకారం తండ్రి నుండి భరణం పొందే హక్కు ఉంటుంది. అతని సొంత ఆస్తిపై చార్జి (అంటే జామీను) కూడా కోర్టు ద్వారా పొందవచ్చు. అయితే హిందూ అవిభక్త కుటుంబ ఆస్తి (పూర్వార్జితం) విషయంలో కుమార్తెకు తండ్రితో సమాన హక్కులు ఉంటాయి. అలాంటి హక్కు అక్రమ సంతా నానికి కాని, చెల్లుబాటుకాని పెళ్లి వల్ల గాని పుట్టిన సంతానానికి ఉండదు. అంటే తాతల నుండి సంక్రమించిన ఆస్తి గానీ దాని ద్వారా సంపాదించిన ఆస్తి కానీ ఉంటే దానిలో కేవలం తండ్రి, మొదటి భార్య సంతానానికి మాత్రమే సమాన హక్కులు ఉంటాయి. అలాంటి ఆస్తులు లేకపోతే అతని సొంత ఆదాయం, ఆస్తులను పరిగణనలోకి తీసుకుని భార్య, కుమార్తెలకు భరణాన్ని నిర్ణయించాలి. విల్లు రాయకుండా తండ్రి మరణిస్తే వారసులుగా వాటా లభిస్తుంది. ఈ నిర్ణయం వెనుక చాలా నేపథ్యం ఉంది. ప్రపంచంలో ఏ దేశంలో లేని వైవిధ్యమైనది హిందూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఇది శాశ్వతమైన వ్యవస్థ. వేదకాలం, ఆ తర్వాత స్మృతుల కాలం, ధర్మసూత్రాల కాలంగా హిందూ ధర్మ శాస్త్రాన్ని విభజించారు. ఇందులో ముఖ్యంగా మను ధర్మశాస్త్రం, మితాక్షరా, దయాభాగా ముఖ్యమైనవి. అన్ని శాఖల్లోనూ ధర్మసూత్రాలను చెప్పడం జరిగింది. చాలావరకూ అవి కాలగర్భంలో కలిసిపోయాయి. అయితే హిందూ సమష్టి కుటుంబం, హిందువుల వివాహం, దత్తత, మైనర్ల సంరక్షణకు సంబంధించిన ధర్మసూత్రాలు మాత్రం కొన్ని మార్పులతో ఇప్పటికీ అమలులో ఉన్నాయి. హిందువుల్లో వ్యక్తి కంటే సమష్టి కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. నాలుగు తరాల వరకూ మగవారంతా కలిస్తే దానిని కో-పర్సనరీ అని వ్యవహరిస్తారు. స్త్రీలు కూడా కలిస్తే అది ఉమ్మడి కుటుంబం అవుతుంది. ఈ కుటుంబానికి కర్త ఉంటారు. మరణించిన వారు కుటుంబాన్ని వీడిపోతూంటే, జన్మించిన వారు సభ్యులు అవుతుంటారు. పున్నామ నరకం నుండి తల్లిదండ్రులను తప్పించేవాడు కనుక పుత్రుడు అవుతాడు. ఈ ప్రకారమే 'అపుత్రస్య గతిర్నాస్తి' అనే సూత్రం ఏర్పడింది. తల్లిదండ్రులు, పూర్వీకులకు పుత్రుడు శ్రాద్ధకర్మలు నిర్వహించి, వారికి పున్నామనరకం లేకుండా చేస్తాడు కనుక అతడికి పుట్టుకతోనే ఆస్తిలో హక్కు కల్పించడం జరిగింది. అయితే ఈ హక్కు కేవలం ఉమ్మడి కుటుంబ ఆస్తిలో మాత్రమే ఉంటుంది. ఈ ఆస్తులు ఎవరిపేర ఉన్నా మగపిల్లలందరికీ హక్కు ఏర్పడుతుంది. అలాగే కుటుంబంలోని ఒక సభ్యుడు తాను సొంతంగా సంపాదించిన ఆస్తిని గానీ లేదా తనకు వేరే విధంగా వచ్చిన ఆస్తిని కాని ఉమ్మడిలో కలిపేయడంతో అది ఉమ్మడి ఆస్తి అవుతుంది. కుటుంబంలో ఒక సభ్యుడు సొంతంగా ఆర్జించిన ఆస్తిని స్వార్జితపు ఆస్తి అంటారు. ఇతరుల నుండి వారసత్వరీత్యా గానీ, విల్లుద్వారా గానీ, దానపట్టాల ద్వారా లేదా సొంత తెలివితేటలతో పొందిన ఆస్తిని ప్రత్యేక ఆస్తి అంటారు. ఈ స్వార్జితపు ఆస్తి, ఉమ్మడి ఆస్తి కిందకు రాదు. ఏది పిత్రార్జిత ఆస్తి, ఏది కాదో, ఎవరు రుజువు చేసుకోవాలో అనే విషయంపై న్యాయస్థానాలు ఇప్పటికే చాలా స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి.

అహంకారం, వ్యక్తిత్వం అంతా భ్రమ

బుద్ధుడు సందేశాలు



అహంకారం, వ్యక్తిత్వం అంతా భ్రమ. కల లాంటిది. దానికి నిజమైన ఉనికి లేదు. కళ్ళు తెరవండి. మేలుకోండి. ఉన్నది ఉన్నట్లుగా ప్రపంచాన్ని చూడండి. సుఖపడతారు. మేలుకొన్నవాడు పీడకలలను గురించి భయపడడు. పాముగా కనిపించింది త్రాడే అని గుర్తించినవాడు భయంతో వణకడం మానివేస్తాడు. అలాగే అహంకారం అంటూ లేదని తెలుసుకొన్నవాడు కామ క్రోధాదులను వ్యామోహాలను స్వార్థపూరితమైన కోరికలను వదిలి వేస్తాడు. వ్యామోహం, మమకారం, పరధనాపేక్ష, ఇంద్రియలోలత్వం మొదలైన పూర్వ జన్మల నుంచి సంక్రమించిన వాసనలు దుఃఖానికి కారణం. స్వార్థాన్ని, కూడబెట్టాలనే దుర్గుణాన్ని వదిలివేస్తే మనశ్శాంతి లభిస్తుంది. సంపూర్ణ శాంతి సౌజన్యాలు, వివేకం సమకూరుతాయి." ఆ తర్వాత బుద్ధుడు గంభీరంగా ఈ కవితను చెప్పాడు:

"ఒకరినొకరు వంచించుకోకండి
ఎవరినీ తక్కువచేసి చూడకండి
మీ ఆధిక్యత చూపకండి
కోపాన్ని వదలండి, పగలను విడవండి
తల్లి తన బిడ్డను రక్షించడానికి
వేయి కళ్లతో కాపలా కాస్తుంది.
ప్రాణమివ్వడానికైనా సిద్ధంగా ఉంటుంది.
అలాంటి ప్రేమను అందరిపైనా చూపండి
ప్రేమకు హద్దులు లేవని నిరూపించండి
కరుణతో కరిగిపోయే మృదువైన వ్యక్తిత్వం
పెంచుకొని ప్రపంచంలోవర్ధిల్లండి
చూడండి అందరినీ సుహృద్భావంతో
ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరినైనా
అక్కున చేర్చుకొని ఆదరించండి
అసూయాద్వేషాలను దరి జేర్చకండి
ఏ స్థితిలో ఉన్నా ఏ గతిలో ఉన్నా
మరువకు ఉత్తమ జీవిత సూత్రమిదే
అందరినీ ప్రేమించు, అన్యోన్యంగా ఉండు"

"ధానధర్మాలు మంచివే. విహారాలు నిర్మించడం పుణ్య కార్యమే. ధ్యానం చేయడం, ఆధ్యాత్మి సాధన మనస్సును శాంతపరుస్తాయి. సత్య జ్ఞానం నిర్వాణానికి త్రోవ చూపిస్తుంది. వీటన్నిటికంటే గొప్పది ప్రేమ పూర్వకమైన కరుణ. ఆధ్యాత్మిక సాధనలన్నింటి కంటే ప్రేమ పూర్వకమైన కరుణ హృదయ ప్రక్షాళనకు 16 రెట్లు అధికంగా తోడ్పడుతుంది. అలా ప్రక్షాళితమైన హృదయ స్థితి లోకంలో అత్యుత్తమైనది. నిలుచ్చా, కూర్చున్నా, నడుస్తున్నా, పడుకొన్నా మనిషి అదే స్థితిలో చైతన్యవంతుడై ఉండాలి?" బుద్ధుడు తన ప్రవచనాన్ని ముగించిన తర్వాత మగధరాజు ఇలా అన్నాడు:"ప్రభూ! నేను యువరాజుగా ఉన్నప్పుడు నాకు ఐదు కోరికలుండేవి.

దిన ఫలాలు

సోమవారం -12-2-2018

మేషం: కొబ్బరి, పండ్ల, పూల వ్యాపారస్తులకు కలిసివస్తుంది. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యుల గురించి అప్రియమైన వార్తలు వినాల్సివస్తుంది.

వృషభం: ఉపాధ్యాయుల విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రముఖులను కలుసుకుని సంప్రదింపులు జరుపుతారు. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

మిథునం: స్త్రీలకు విదేశీ వస్తువుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. మీరు తీసుకున్న నిర్ణయానికి ప్రముఖుల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. మీ పాత సమస్యలు ఒకంతట తేలకపోవడంతో నిరుత్సాహానికి గురవుతారు.

కర్కాటకం: తరచు విందులు వంటి శుభ సంకేతాలున్నాయి. మిమ్మల్ని తక్కువ అంచనా వేసిన వారు మీ సహాయ సహకారాలు అర్థిస్తారు. స్త్రీలకు షాపింగ్ వ్యవహారాల్లో మెళకువ అవసరం.

సింహం: బంధుమిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో చురుకుగా పాల్గొంటారు. మీ లక్ష్యసాధనలో స్వల్ప ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో కృషి చేయండి.

కన్య: స్త్రీలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల పట్ల ధ్యాస వహిస్తారు. మీ ఆశయానికి, అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. రుణం తీర్చటానికై చేయు యత్నం వాయిదా పడుతుంది.

తుల: తొందరపడి సంభాషించడం వల్ల ఇబ్బందులకు గురవుతారు. వ్యాపార రీత్యా దూర ప్రయాణం చేయవలసివస్తుంది. స్త్రీలకు బంధువర్గాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది.

వృశ్చికం: సన్నిహితులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక సమస్యలకు చక్కని పరిష్కార మార్గం స్ఫురిస్తుంది. విద్యార్థులకు విద్యావిషయాల పట్ల ఆసక్తి సన్నగిల్లడంతో ఒత్తిడి, చికాకులు.


ధనస్సు: సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు. స్త్రీలు అపరిచితులను అతిగా విశ్వసించడం వల్ల ఆశాభంగానికి గురికాక తప్పదు. మీ సంతానం ఉన్నతి కోసం కొత్త కొత్త పథకాలు రూపొందిస్తారు.

మకరం: స్త్రీలకు గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. మిమ్మలను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి.

కుంభం: ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. మీ నిర్ణయాలకు సర్వత్రా ఆమోదం లభిస్తుంది. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల సహాయం అందుతుంది.

మీనం: పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. రాబడికి మించి ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయని చెప్పవచ్చు.

ఆరోగ్యం




పల్లీలను తినగానే నీటిని తాగరాదు..

పల్లీలంటే చాలా మందికి ఇష్టమే. కొందరు వీటిని అలాగే డైరెక్ట్‌గా తినేస్తారు. ఇక కొందరు ఉప్పు, కారం వేసి రోస్ట్ చేసుకుని మరీ తింటారు. ఎలా తిన్నా ఇవి మనకు ఆరోగ్యకర ప్రయోజనాలనే అందిస్తాయి. వీటి ద్వారా మన శరీరానికి కావల్సిన కీలక పోషకాలు అందుతాయి. అయితే పల్లీలను తినగానే వెంటనే నీటిని మాత్రం తాగరాదు. ఎందుకో ఇప్పుడు తెలుసుకుందాం.

పల్లీలను తినగానే నీటిని ఎందుకు తాగరాదంటే.. వీటిలో ఆయిల్ అధిక శాతం ఉంటుంది. ఈ క్రమంలో పల్లీలను తిన్న వెంటనే నీటిని తాగితే అది పల్లీల్లో ఉండే ఆయిల్‌తో కలిసి ఆహార నాళంలో కొవ్వు పేరుకుపోయేలా చేస్తుంది. ఇక ఈ విషయం వెనుక ఉన్న మరో కారణం ఏమిటంటే.. పల్లీలు సహజంగానే ఒంట్లో వేడిని కలిగిస్తాయి. అలాంటప్పుడు వీటిని తినగానే నీటిని తాగితే అవి చల్లగా ఉంటాయి కాబట్టి లోపల వేడి పదార్థం, చల్లని పదార్థం ఒకదానికొకటి పొసగవు. ఈ క్రమంలో దగ్గు, జలుబు వంటి శ్వాస కోశ సమస్యలు వస్తాయి. ఇక చివరిగా మరో కారణం ఏమిటంటే.. పల్లీలను తినగానే నీటిని తాగితే అవి త్వరగా జీర్ణం కావు. దీంతో గ్యాస్, అజీర్ణం ఇబ్బంది పెడతాయి. కనుక పల్లీలను తినగానే కనీసం 15 నుంచి 20 నిమిషాల వరకు వేచి ఉండడం ఉత్తమం. అప్పుడు కూడా వేడి నీరు తాగాల్సి ఉంటుంది. దీంతో తిన్న ఆహారం త్వరగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా జీర్ణమవుతుంది.

చరిత్రలో ఫిబ్రవరి 12



1809 : పూర్వపు అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ జననం (మ.1865).

1809 : జీవ పరిణామ క్రమ సిద్ధాంత, ప్రకృతి వరణ సిద్ధాంతాలను అందించిన ఛార్లెస్ డార్విన్ జననం (మ.1882).

1878 : స్కాట్లండుకు చెందిన క్రైస్తవ మిషనరీ అలెక్సాండర్ డఫ్ మరణం (జ.1806).

1942 : ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రముఖుడు సి. హెచ్. విద్యాసాగర్ రావు జననం.

1962 : తెలుగు సినిమా నటుడు జగపతి బాబు జననం.

1962 : తెలుగు సినిమా ప్రతినాయకుడు ఆశిష్ విద్యార్థి జననం.

1968 : తెలుగు రంగస్థల మరియు సినిమా నటుడు, గాయకుడు మరియు నాటక ప్రయోక్త పువ్వుల సూరిబాబు మరణం (జ.1915).

1976 : భారతదేశానికి చెందిన ఒక రాజకీయ నాయకుడు అశోక్ తన్వర్ జననం.

వీరు ఫిబ్రవరి 22, 1915 సంవత్సరంలో గుడివాడ తాలూకా బొమ్ములూరు గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే మేనమామ హనుమాన్లు గారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. నాటకాల మీద మోజుతో గద్వాల పారిపోయి, సంస్థానపు నాటక సమాజంలో చేరి పాత్ర లు పోషించి తిరిగివచ్చారు. ఆనాడు గుంటూరులో దంటు వెంకటకృష్ణయ్య "బాలమిత్ర సభ" పేరుతో చిన్న పిల్లల నాటక సమాజాన్ని నడుపుతున్నారు. అందులో కొప్పరపు సుబ్బారావు గారు నాటక ప్రయోక్తగా, సంగీత దర్శకులుగా శిక్షణ ఇస్తున్నారు. సూరిబాబు ఈ సభలో చేరి వివిధ వేషాలు పోషించి అనతికాలంలోనే అగ్రశేణి నటుడిగా పేరు పొందారు. ఆనాటి నాటక సమాజాల వారు సూరిబాబు కోసం పోటీపడేవారు. సూరిబాబు 1931 సంవత్సరంలో బాలకృష్ణ నాటక సమాజాన్ని గుడివాడలో స్థాపించి భక్త విజయం, మాయా మధుసూదన నాటకాలను పెద్ద ఎత్తున ప్రదర్శించారు. నష్టాలతో సమాజం మూతపడింది. 1936లో తెనాలి చేరి సత్యనారాయణ నాట్యమండలి పేరుతో నాటకాలను ప్రదర్శించారు. 1944 సంవత్సరంలో నటీమణి రాజరాజేశ్వరిని వివాహం చేసుకొని ఆమె పేరుమీద రాజరాజేశ్వరి నాట్య మండలిని స్థాపించి కొప్పరపు సుబ్బారావు గారితో "తారా శశాంకం" నాటకాన్ని వ్రాయించి తానే దర్శకత్వం వహించి చనిపోయేవరకు 15 వందలకు పైగా నాటకాలు ఆంధ్రదేశమంతా ప్రదర్శించారు. సూరిబాబు ఫిబ్రవరి 12, 1968 న స్వర్గస్తులైనారు.

తిరుమల చరితామృతం

నిశ్చల భక్తితోనే భగవదనుగ్రహం



ఈ నిర్ణయాలు కష్టమైనా, ఇవాళ కాకపోయినా రేపైనా తీసుకోవల్సిందే. లేదా అందరినీ జయవిజయుల గుమ్మం బయటనుండి పంపకుండా లోపలికి తీసుకువెళ్లి లోపలనుండే బయటకు వచ్చే ఏర్పాటు చేయడానికి అవకాశాల కోసం వెంటనే ప్రయత్నం చేయాలి... లోపల ఇంకో రెండు ద్వారాలు తెరవడానికి ఆగమసమ్మతమా కాదా అన్నది యోచించే ప్రక్రియ మొదలుపెట్టాలి. విఐపిలను బ్రేకుదర్శనంలో లోపలకు పంపుతున్నారు, సామాన్యయాత్రికులను బయటినుండే చూపించి పంపుతున్నారన్న వాదానికి పైప్రయత్నంతో సమాధానం పొందవచ్చు. పండితులూ, సలహాదారులు ఒక్కోసారి ఒక్కోమాట ఆగమం పేరుతో చెప్తున్నారన్న ఆరోపణలున్నందున వెయ్యికాళ్ల మండపానికి సంబంధించిన వివాద సమయంలో చేసినట్లు, ఆగమ సదస్సులో ఈ విషయం కూడా చర్చించి, నిజంగా ఆగమం ఏం చెబుతోందో నిర్ధారించి నిర్ణయాలు తీసుకోవాలి. ఇక విఐపి దర్శనాల విషయం - ఆలయం దృష్టిలో విఐపిలు అసలుండాలా? అందరూ దేవుని ముందు సమానులే కదా! కొందరికి ప్రత్యేకం ఎందుకు అని భావిస్తే అలా నిర్ణయం చేసే ధైర్యం చేయాలి. కాని అది చాలా ప్రమాదకరమైన వాదం... ఎంతవరకూ వెళ్తుందో తెలియదు. శాస్త్రం, సంప్రదాయం, ఆలయ అవసరాలు, మర్యాదలూ కాపాడాలి కదా! మఠాధిపతులకు, పీఠాధిపతులకు, ప్రోటోకాలువారికి, ప్రత్యేకం ఎందుకు? వారేమైనా విఐపిలా? ధర్మప్రచారానికి ఆలయ పథకాలకు భూరి విరాళాలు ఇచ్చిన వారు విఐపిలు కారా? మరి దేవుని ముందు డబ్బు ఇచ్చినవాడికీ, పేదవాడికి సమానం కదా! అంతటితో ఆగుతుందా? శాత్తుమొరలో వైష్ణవులను ముందు దర్శనానికి ఎందుకు పంపాలి? అర్చకులూ, జియ్యంగార్లు ఏకాంగులే గర్భగృహంలోకి ఎందుకు పోవాలి? వారి ప్రత్యేకత ఏమిటి? దేవుని ముందు అందరూ సమానమే కదా! ఇలా చర్చలు, వాదాలు సాగిసాగి, చివరికి అది ఆలయం, దేవాలయం కాకుండా ఇంకేమో అయ్యే ప్రమాదం ఉంది.

దేవుణ్ణి దశాబ్దాలుగా అర్చించి, ప్రత్యక్షంగా ముట్టుకొని సేవ చేసే భాగ్యం గల అర్చకుల పుణ్యం ముందు, మన పుణ్యం ఎంతో ఆలోచించాలి. అలాంటి అవకాశం భగవంతుడు వాళ్లకెందుకిచ్చాడో శాస్త్రం తెలుసుకొని అర్థం చేసుకోవాలి. ప్రధాన అర్చకుడు డా రమణదీక్షితులుకి దాదాపు ముప్పై ఏళ్లకు పైగా స్వామివారిని తాకే, సేవ చేసే భాగ్యం వుంది. మిరాశీలు పోయినా, ఇతర మిరాశీ అర్చకులు స్వామివారి కొలువు వదలి వెళ్లినా, జీతం ఇస్తారో, ఇవ్వరో కూడా తెలియని పరిస్థితులలో కూడా స్వామివారి కొలువును వదలక చేశాడాయన. అలానే స్వామివారి సన్నిధిలో పనిచేసే శేషాద్రి విషయంలో, అది వారు చేసుకొన్న పుణ్యం. నాకు ఆ అవకాశం లేదని నేనేడిస్తే నా అవివేకం. అజ్ఞానం. శాస్త్రజ్ఞానం లేకపోవడమే. అధికారుల విషయానికొస్తే, ఎవరి పుణ్యం వారిది... అన్నారావుగారికున్న పుణ్యం ఆయనకు అవకాశాలిచ్చింది... నేచేసిన పుణ్యం మేరకు నాకు అవకాశం... అలానే ఎవరి విషయంలోనైనా... మాత్సర్యాలకు తావులేదు. మన పుణ్యం పెంచుకోవడమే మనం చేయాల్సింది. ఎంత పుణ్యం చేయకపోతే దేవస్థానం ఉద్యోగులకు ఎన్నో దశాబ్దాలు భగవంతుని సేవాభాగ్యం లభిస్తోంది! జీవితంలో వారితో సమానంగా మనకూ దర్శనాలు కావాలంటే, పుణ్యం సంపాదించి అలాంటి భాగ్యం సంపాదించాలి. దర్శనం విషయానికొస్తే - ప్రత్యేక దర్శనం, విఐపి దర్శనం, చాలా ధనం వెచ్చించి సేవాటిక్కెట్లు కొని దర్శనం చేసిన వారికి ఎక్కువ భగవదనుగ్రహం, దూరం నుండి చూసినవాడికి పేదవాడికి, లేదా బయటి నుండే, ఇబ్బందులు పడలేక నమస్కారం పెట్టిపోయిన వాడికీ భగవదనుగ్రహం తక్కువ అన్నది శాస్త్రసమ్మతం కాదు. 'తిరుమల లీలామృతం'లో తొండమానుడు, కుమ్మరి భీముల కథ చెప్పుకొన్నాం కదా... కొండకేరాక, ఇంట్లోనే మట్టిపూలతో పూజ చేస్తున్న కుమ్మరిభీమునిపై, బంగారుపూలతో కొండపైన స్వయంగా పూజ చేసిన తొండమానుని కంటే ఎక్కువ అనుగ్రహం చూపాడు భగవంతుడు శ్రీనివాసుడు. అధికారంతోనో, విఐపిగానో డబ్బు పెట్టి వెళ్లి దగ్గరగా దర్శనం చేసుకొన్నవాడు తను సంపాదించిన పుణ్యం ఎక్కువ ఖర్చు చేస్తున్నాడేకాని, దానితో కొత్త పుణ్యం ఎక్కువ సంపాదిస్తున్నాడా అన్నది ఆలోచించాల్సిన విషయమే! భగవదనుగ్రహం కోసం కొండకు వెళ్లాం. మనం చేసుకొనే దర్శనంతోనే భగవదనుగ్రహం కల్గుతుందన్నది సామాన్య భావన. కాని అసలు దర్శనభాగ్యం- భగవంతుని కరుణాదృష్టి మనపైన పడటం జరగాలి కదా! ఆ కొండంతా సాలగ్రామమే, భగవంతుని సన్నిధానమే. ఎందరో భక్తులకు పురాణ కాలం నుండి కొండమీద అనేక ప్రదేశాల్లో దర్శనభాగ్యం కలగచేశాడన్నది చూశాం. ఈ తిరుమల యాత్రలో భగవంతుని యందు ఎంత భక్తిచేశాం అన్నది ముఖ్యం...

17న వేలం పాట

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానంలో భూములను కౌలుకు తీసుకొనుటకు గాను ఈ నెల 17న ఉదయం 11 గంటలకు సత్యనారాయణస్వామి దేవస్థానంలో నందు వేలం జరుగునని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఆసక్తిగల వారు ఈ పాటలో పాల్గొవాలని ఆయన కోరారు.

12 నుంచి ఉత్తరాంధ్ర జనఘోష ఉద్యమం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

ఏపీలోని అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో సెక్షన్ (46/3) ప్రకారం వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని పొందుపరిచినప్పటికీ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తుందని ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక రింగురోడ్డులో ఆయన కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి మాడుగుల నియోజకవర్గం నుంచి ఉద్యమాన్ని అన్ని రాజకీయ పక్షాలను, ప్రజలను, విద్యార్థులను, ట్రేడ్ యూనియన్ నాయకులను కలిసి ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఈ ఉద్యమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందని అప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగి రాని పక్షంలో మార్చి ఐదు నుంచి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఆయన అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించే విషయమై అఖిలపక్ష పార్టీలు బంద్‌ను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. అయితే ఉద్యమాన్ని ఇంతటితో ఆపకుండా ఉత్తరాంధ్ర చర్చావేదిక ద్వారా కొనసాగిస్తామన్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక హోదాపై పోరాటం చేయడానికి టీడీపీ ఎంపీలు ఆలస్యంగా స్పందించారన్నారు. ఇప్ప టికైనా పార్టీల జెండాలను పక్కన పెట్టి ప్రత్యేకహోదా అజెండాగా చేసి పోరాటం చేయాలన్నారు. ఏ పార్టీతో సంబంధం లేకుండా ఉత్తరాంధ్ర చర్చావేదిక ద్వారా పోరాటం సాగిస్తామన్నారు. గతంలో బుదెలేఖాండ్, కలహాండి, కోరాపుట్‌లకు ఇచ్చిన ప్రాతిపదికిన వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రూరల్ జిల్లాలో విద్య, వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయేతర అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమైన ఈ ఐదింటికి ప్రత్యేక నిధులను కేటాయించాలని విభజన చట్టంలో ఉందని తక్షణమే కేటా యించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలకు ప్రత్యేక రాయతీలను కల్పించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఉపాధి లేక ఉత్తరాంధ్రకు చెందిన యువతీ యువకులు ఇతర దేశాలకు వెళ్లి ఉపాధి పొందే పరిస్థితి దాపురించిందన్నారు. నదులు అనుసంధానం చేస్తామని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి, మహానది నదులను అనుసంధానం చేస్తే లక్షా 30వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. అనుభవం, పరిపాలనా దక్షత కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో 15 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో అభివృద్ధి అంతా హైదరాబాద్‌కు తరలించడం వలనే రాష్ట్రం రెండు ముక్కలయ్యే పరిస్థితి ఏర్పడిందని మరలా అదే స్థితిని తీసుకురావద్దని ఆయన కోరారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రజలందరూ సంతోషిస్తారని ఆయన అన్నారు. సోమ వారం నుంచి జరగనున్న జనఘోష కార్యక్రమంపై ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై ప్రజలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సాంస్కృతిక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిషోర్, ఎంపీటీసీ దదరం నాగేశ్వ రరావు, న్యాయవాది పిళ్లా హరశ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలలకు సాధన శిబిరం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల శ్రీసత్యసాయి మందిరంలో గాంధీ నగరం సేవా సమితి, గవరపాలెం సేవా సమితి, శ్రీసత్యసాయి సేవా సమితి సంయుక్తంగా ఆదివారం బాలలకు సాధన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి విశాఖ జిల్లా బాల వికాస శిక్షణ తరగతుల ఇన్‌ఛార్జి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలు సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలో జన్మనిచ్చిన తల్లి దండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎలా గౌరవించాలో తెలిపారు. ఆధ్యాత్మికంగా, మానసికంగా అభివృద్ధి చెందుతూ తోటివారికి సహాయ పడే విధంగా వారి జీవితాలను మలుచుకునేందుకు సత్యసాయి నాధుని ఆశీస్సులతో ఏర్పాటైన బాల వికాస్ శిక్షణా తరగతులను అందరూ సద్వినియోగం చేసుకొని మంచి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, బాల వికాస గురువులు, బాలలు పాల్గొన్నారు.


సాయిబాబా భజన చేస్తున్న భక్తులు

విజయరామరాజుపేటలో...

పట్టణంలో విజయరామరాజుపేటలో శ్రీసత్యసాయిబాబా భజన మండలివారి ఆధ్వర్యంలో శనివారం భజన కార్యక్రమం నిర్వహించారు. నీలపల్లి రమేష్, సంతోషి దంపతుల గృహంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రీడలను ప్రోత్సహించాలి: రూరల్ సీఐ రామచంద్రరావు

మునగపాక, న్యూస్‌లీడర్: క్రీడలను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అనకాపల్లి రూరల్ సీఐ రామచంద్రరావు అన్నారు. మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను సీఐ రామచంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల పట్ల ఆసక్తి చూపించి రాణించాలని కోరారు. కార్యక్రమంలో మునగపాక ఎస్ఐ అల్లు స్వామినాయుడు, ఆర్ఈసీఎస్ ఏఈ జగదీష్, నిర్వాహకులు మొల్లేటి గంగాధర్, మళ్ల జోగినాయుడు, కాండ్రేగుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా రజకుల బల్లల పండుగ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రజకులను ఆర్థికంగా ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం కొత్తూరు నర్సింగరావుపేటలో జరిగిన రజకుల బల్లల పండగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా రజకుల కుల దైవం ఒడిచేలు ఏకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే రజకులకు గుర్తింపు వచ్చిందని వీరిని ఆదుకునేందుకు కూడా పలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 2017 ఆర్థిక సంవత్సరంలో 250 మంది రజకులకు రుణాలను అందజేశామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు పది లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రజక సోదరులందరూ వినియోగించుకొని పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పీలా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, సిరసపల్లి సన్యాసిరావు, కసిరెడ్డి సత్యనారాయణ, కె.గోవింద, రజక సంఘ నాయకులు పల్లి, రమణ తదితరులు పాల్గొన్నారు.


ఒడిచేలు ఏకయ్యకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పీలా

రాజీవ్‌నగర్‌లో దళిత తేజం

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమాన్నిజీవియంసి 64వ వార్డులో గల రాజీవ్ నగర్ ఏరియాలో కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా వార్డు కార్యకర్తలు, నాయకులతో సమావేశమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలు, ఆయన చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. దళితులకు అన్నిరంగాల్లో చేయూత నివ్వాలని దళిత తేజం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, దళిత వాడల్లో సౌకర్యాల కల్పనకు పెద్ద పీటవేయాలన్నదే చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం దళిత వాడల్లో ర్యాలీని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఈ నెల 15న విజయరామరాజుపేటలో జరగనున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంకు స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చే యాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆదారి కుమార్‌స్వామి, పలకా సత్యనారాయణ, అల్ల రామకృష్ణ, ఉగ్గిన నర్సింగరావు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పీలాను కలిసిన మరిడిమాంబ ఉత్సవ కమిటీ ప్రతినిధులు

13న అన్నదానం



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: వేపగుంటలోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన ఈ నెల 13 మంగళవారం మధ్యాహ్నం 12 గంటలనుంచి ఆలయం ఎదురుగా గల శివాజీ స్థలంలో అన్న సంతర్పన కార్యక్రమం జరుగుతుందని బుద్ధా శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వేపగుంట పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్‌లో ఉచిత ఈసెట్ కోచింగ్


పర్సన్ ఇన్‌ఛార్జి మలసాల

కశింకోట, న్యూస్‌లీడర్: పాలిటెక్నికల్ పూర్తి చేసిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రవేశానికి నిర్వహించే ఈసెట్ ప్రవేశ పరీక్ష మే నెల 3వతేదిన జరుగునని ఆర్ఈసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి మలసాల రమణారావు తెలిపారు. అనకాపల్లి పరిసర ప్రాంతాలకు అందుబాటులో లేనికారణంగా విశాఖపట్నం వెళ్లి సుమారు 11వేల ఫీజు చెల్లించి శిక్షణ పొందుతున్న వినియోగదారుల పిల్లల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డి.శ్రీనివాసరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశంకర్, వైస్ ప్రిన్సిపాల్ శివ, జనరల్ శిక్షణ విభాగం ఎస్ఎస్ గణేష్, సివిల్ విభాగం కీర్తి, ఎలక్ట్రికల్ విభాగం పి.రమణకుమార్ పాల్గొన్నారు.

13న శివునికి అభిషేకాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 13న స్థానిక సిద్ధిలింగేశ్వరస్వామి దేవాలయంలో శివునికి ప్రియమైన అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అన్నంతో అభిషేకాలు, భజనలు, దీపాలంకరణ, కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరి దేవస్థానం నందు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలు నుంచి మరుసటి రోజు ఉదయం ఆరు గంటలకు శ్రీహరినారాయణ ఆధ్వర్యంలో జై చంద్ర నామంతో భజన కార్యక్రమం జరుగుతుందని ఆలయ అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు తెలిపారు. అదేవిధంగా తూతికవారివీధిలో శ్రీ వాణి జ్ఞాన విద్యాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు.

12న మాజీ మంత్రి కొణతాల రాక

మాడుగుల, న్యూస్‌లీడర్: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సోమవారం ఉదయం మాడుగుల వస్తున్నారని మాడుగుల నియోజకవర్గ ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యుడు పీవీజీ కుమార్ ఆదివారం ఉదయం తెలిపారు. జనఘోష కార్యక్రమంలో పాల్గొని రైతులతోను, విద్యార్థులతోను సమావేశం ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు.

మహా శివరాత్రి రోజున పోతురాజుబాబు తీర్థం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో మామిడివారి కల్లాల వద్ద వెలసిన శ్రీపోతురాజుబాబు స్వామివారి తీర్థ మహోత్సవాన్ని మంగళవారం శివరాత్రి రోజున ఘనంగా ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, ఎడ్ల బళ్ల పరుగు పందాలు, సైకిళ్ల స్లో పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. మహాశివరాత్రి సందర్భంగా కృష్ణా భూపాలేశ్వరస్వామి ఆలయంలో, ఉబ్బలింగేశ్వరస్వామి ఆలయంలోను, స్వర్ణ లింగేశ్వర ఆలయంలోను, ఉమా భీమలింగేశ్వరస్వామి ఆలయంలోను శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

'మా ఇంటికి రా' నూకమ్మ



అనకాపల్లి, న్యూస్‌లీడర్: శ్రీ నూకాంబిక అమ్మవారి భక్త బృందం వారి ఆధ్వర్యంలో 'పందూరి రమణబాబు దంపతుల నివాసంలో మా ఇంటికి రా' నూకమ్మ కార్యక్రమాన్ని శనివారం రాత్రి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పట్టణ పురవీధుల్లో శ్రీ నూకాంబిక అమ్మవారి ఉత్సవమూర్తితో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ నూకాంబిక మాలాధరణ గురుమాత కాండ్రేగుల భాస్కరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తబృందం సభ్యులు కొణతాల తారకేష్, కర్రి చైతన్య, రాపేటి ప్రభాకర్, భక్తజన సభ్యులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను తేడాలను సరిచేయాలి

ప్రజా రాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు



అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: ఇటీవల జోనల్ అధికారులు రెవెన్యూ వసూళ్ల, ఆస్తి పన్నుల వసూళ్ళకు నడుం బిగించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆస్తి పన్ను చెల్లిం చాల్సి ఉంది. ఐవి జోన్‌లో నివాసముంటున్న ప్రజల యొక్క బాధ్యత అని ప్రజా రాజకీ యవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు అన్నారు. కానీ జోనల్ అధికారులు ఇంటి పన్నులకు ఇబ్బందులు పెట్టి వసూళ్లకు పాల్పడటం చూస్తుంటే ఇది ఆస్తిపన్నులు వసూలు చేసే విధానంగా లేదని ఆయన అన్నారు. అనకాపల్లిజోన్‌లో విశాఖపట్నంనకు మించిపోయి పన్నులున్నాయని నెత్తి నోరు కొట్టుకుంటున్నా సరే జోనల్ అధికారులకు చీమకుట్టినట్లైయినా లేదన్నారు. అనకాపల్లిజోన్ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న ఆస్తి పన్నులను సరిచేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రజారాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు అన్నారు.

ప్రధాన మంత్రి చంద్రన్న బీమా అందజేత



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ పరిధిలో ఆదివారం ప్రధాన మంత్రి చంద్రన్న బీమా రూ. 5000/- సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు వార్డు టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ఎండి జాకీర్, వార్డు బీజేపీ అధ్యక్షుడు కాళ్ల ఆదిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఇటీవలి మరణించిన లలిత కుమారి భర్త నాగభూషణంకు ఈ బీమా సహాయాన్ని అందజేశారు. పేద బడుగు, బలహీన వర్గాలకు ప్రధానమంత్రి చంద్రన్న బీమా ఎల్లప్పుడు అండ దండగా ఉంటుందని ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీమామిత్ర సభ్యురాలు, జన్మ భూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సహస్త్ర దీపాలంకరణ సేవ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వరస్వామి ఆలయం, అర్ అండ్ బి కూడలి, అప్పయ్యనగర్‌లో ఘనంగా ఊంజల్ సేవ, సహస్త్ర దీపాలంకార సేవ నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి దీపాలంకార సేవతో పాటు విశేష పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ దీపాలంకరణ సేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో ఎస్.ఎల్.శాస్త్రి, ప్రధాన చర్ల చంద్రమౌళి, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి

పైలా ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల నియోజకవర్గ పరిధిలో గిరిజన ప్రాంతాల సమస్యలు పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. వికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసుల చట్టాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పైలా ప్రసాదరావు హాజరయ్యారు. వికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కందుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాడుగుల, దేవరాపల్లి, చీడికాడ మండలాల పరిధిలో 40 గ్రామాలు రవాణా, విద్య, వైద్యం సదుపాయాలు జరగలేదన్నారు. ఈ గిరిజన గ్రామాలలో పాడేరు ఐటీడీఏ నిధులు కేటాయించాల్సి ఉన్నా అది జరగడం లేదన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. మూడు మండలాల నుంచి హాజరైన యువకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరణం శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్‌తో పాటు మాడుగుల, దేవరాపల్లి, చీడికాడ గిరిజన గ్రామాలకు చెందిన గిరిజనులు, వికాస సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రసాదరావు

శివరాత్రి జాతరకు సోమేశ్వరాలయం ముస్తాబు

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

గాజువాక, న్యూస్‌లీడర్: శివరాత్రి జాతరకు అప్పికొండ సోమేశ్వరాలయం ముస్తాబవుతుంది. సాగరతీరంలో పెదగంట్యాడ మండలం అప్పికొండలో కొలువైన స్వయంభు శివాలయం సోమేశ్వరాలయం. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే మహాజాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లును పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆదివారం ఉదయం పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం మంచినీరు, స్నానఘట్టాలు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈనెల 13వ తేదీ మంగళవారం రాత్రి జాతర వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి ప్రసాద్ తెలిపారు. మంగళవారం జాగారం చేసిన భక్తులు మర్నాడు ఉదయం సముద్ర స్నానమాచరించి సోమేశ్వరుని దర్శించుకొని పూజలు నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా పాతిక వేలవరకూ భక్తులు స్వామిని దర్శించుకొనున్నట్లు ఆలయాధికారి అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, సాగరతీరంలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా 10లక్షల రూపాయలతో నిర్మించిన సులాభ్ కాంప్లెక్స్‌ను పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆదివారం ఉదయం ప్రారంభించారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు

రూ. 40 లక్షలతో రోడ్డుకు శంకుస్థాపన



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 45 వార్డు పరిదిలో జైఆంధ్ర కాలనీ నుండి యారాడ ఘాటీ రోడ్డు మొదటి మలుపు వరకు రహదారి నిర్మించుటకు రూ. 40తో 45 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిళ్ళా అచ్చారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సినియర్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు, పాల్గొన్నారు.

అలరించిన శాస్త్ర సాంకేతికరంగాల ప్రదర్శన


ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ మర్రిపాలెం కూడా లేట్ స్టైల్లా మారిస్ పాఠశాలల్లో వింగ్స్ ఆఫ్ విజ్డం జెన్నిష్ పేరిట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలు శాస్త్ర సాంకేతిక వ్యవసాయ ఆరోగ్య అంశాలపై విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన అంశాలు అందరినీ అలరింపజేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ జేసుదాసాన్ ముందుగా కార్యక్రమాలను ప్రారంభించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాము ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామన్నారు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రదర్శనలపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు వ్యవసాయం సేంద్రియ, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు యోగా వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులతో నమూనాలు ప్రదర్శించామన్నారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రదర్శనలు అందరినీ అలరింపజేశాయి అనంతరం ప్రదర్శించిన శాస్త్రీయ సాంప్రదాయ నృత్యాలకు ఆద్యంతమూ అలరించి అందరిని అలరింపజేశాయి. కూరగాయలతో తయారుచేసిన భిన్న ఆకృతులు చూపరులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లోకనాదం, ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




ఆస్పత్రికి వెళ్లి అనంతలోకాలకు

కన్నీరు మున్నీరయిన కుటుంబ సభ్యులు

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: నుస్తి చేసిందని తండ్రితో కలిసి ఆస్పత్రికి వెళ్లిన చిన్నారికి అవే ఆఖరి గడియలయ్యాయి. మరికొద్ది సేపట్లో ఇంటికి చేరుకుంటున్నారు అనగా రోడ్డు ప్రమాదం రూపంలో ఆ చిన్నారిని మృత్యువు కబలించింది. అంతవరకు తను చేయి పట్టుకుని నడిపిన కుమార్తె తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ తండ్రి రోదన వర్ణాతీతమనే చెప్పవచ్చు. ఈ హృదయ విదారక సంఘటన కంచరపాలెం బీఆర్‌టీస్ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంచరపాలెం ఇందిరా నగర్‌కు చెందిన రెడ్డిపల్లి సంతోష్ కుమార్ దంపతులకు కుమార్తె రోహిణి (7) కుమారుడు ఉన్నారు. కుమారుడు అనంతరపురంలో పరమేశ్వరి సినిమాహాలు వద్ద పరమేశ్వరి ఆటో స్టాండ్ పరిధిలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. రోహిణి శ్రీవిద్య పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది కుమార్తెకు ఆరోగ్యం బాగో బాగోలేకపోవడంతో కంచరపాలెం రైతు బజార్ ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి సంతోష్ కుమార్ తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు అనంతరం తిరిగి ఇంటికి రావడం కోసం బీఆర్టీఎస్ రహదారి డివైడర్‌పై ఏర్పాటు చేసిన గ్రిల్స్ ఖాళీల నుంచి ప్రయత్నించారు. ఇలా మధ్య రోడ్డులోకి చేరుకోగానే కంచరపాలెం మెట్టు నుంచి ఎన్ఏడీ జంక్షన్ వైపు వస్తున్న ఏపీ 31 పిబి 6345 నెంబరు గల టాటా సఫారీ కారు రోహిణిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె ఒక్కసారిగా ఎగిరి ఎదురుగా వస్తున్న మరో కారుపై పడింది. తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం అయింది. చిన్నారిని కేజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే కంచరపాలెం పోలీస్ స్టేషన్ సీఐ చంద్రశేఖర్, ఎయిర్‌పోర్టు జోన్ సిఐ మళ్ల శేషు, కంచరపాలెం ట్రాఫిక్ సిఐ డి శ్రీనివాస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు నిమిత్తం వాహనమును యజమాని కారును స్వాధీనం చేసుకున్నారు.



దేవాదాయశాఖ ఈవోకి సత్కారం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: దేవాదాయ, ధర్మాదాయశాఖ ఈవో కీర్తి శ్రీనివాసుకు గ్రేడ్-2 పదోన్నతి లభించిన నేపథ్యంలో ఎన్ఏడి కూడలిలోని శ్రీ పార్వతి చంద్రమౌళీశ్వర ఆలయ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆలయ పాలక మండలి కమిటీ అధ్యక్షుడు చంద్రయ్య చౌదరి మాట్లాడుతూ ఈ ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషికి ఎంతో ప్రశంసనీయమని అన్నారు. ఇక్కడి వారితో ఆయన ఓ ఉద్యోగిగానే పనిచేయడం విశేషం అన్నారు. శ్రీనివాసరావుకు పదోన్నతి రావడం ఆయన చేసిన కృషి ఫలితమే అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయనను సత్కరించిన వారిలో 42 వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు, దూళి తలుపుల నాయుడు, విశ్వనాథ బాబురావు, బిందిక సరస్వతి, ఆకెళ్ల సూర్యప్రకాశరావు, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

15న పరిపూర్ణానంద సరస్వతీ ప్రవచనాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో విశాఖ అన్నదాత దివంగత మట్టపల్లి చలమయ్య సంస్మరణార్థం పరిపూర్ణానంద సరస్వతి స్వామి ప్రవచనం ఏర్పాటు చేసినట్టు ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. కాకినాడ శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద సరస్వతి స్వామి పాల్గొని తమ ప్రవచనము చేయనున్నట్టు వారు తెలిపారు.

లోక్‌అదాలత్‌తో సత్వరన్యాయం

విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ ధ్యేయమని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకట జ్యోతిర్మయి అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కక్షిదారులకు రాజీ మార్గం ద్వారా సత్వర న్యాయం అందించడం లక్ష్యమన్నారు.లోక్ అదాలత్‌లో కేసుల రాజీ చేసుకోవడం వలన ఎలాంటి వాజ్యాలకు తావులేదన్నారు. కార్యక్రమంలో మెట్రోపాలిటిన్ సిటీ స్పెషల్ జడ్జి వి.నా గార్జున, జాయింట్ కలెక్టర్ -2 సిరి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, కార్యదర్శి సత్యసాయిబాబా, రఘుపాత్రుని శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ అధికారి బాజ్‌పాయ్, సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరిచిన తెలుగు సాంప్రదాయ వంటలు


విద్యార్థినులు చేసిన వంటకాలను పరీక్షిస్తున్న దృశ్యం

నరసన్నపేట,న్యూస్‌లీడర్ : స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినీలు పద్మావతి జనియర్ కళాశాల అవరణలో ఏర్పాటు చేసిన తెలుగు సాంప్రదాయ వంటకాలు అదురగొట్టారు. 15 గ్రూపులు విద్యార్థినీలు తెలుగింటి ఆడపడుచులు వండిన తెలుగు వంటలను పలువురు పెద్దలను ఆకట్టుకున్నాయి. సాంప్రదాయవంటలు మరిచి ఇతర రాష్ట్రలకు చెందిన వంటకాలు శుభకార్యలలోను వాడకం ప్రారంభించారని, దీనివలన తెలుగు వంటకాలను మరిచి నూతన వంటకాలతో రావడంతో వంటకాలపై తెలుగు జాతి గౌరవంమైన వంటకాలను స్వయంగా విద్యార్థులు తయారు చేసి స్టాల్స్ ద్వార ముఖ్యమైన పట్టణ ప్రముకులు సమక్షంలో అవగాహన కల్పించెందుకు పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినీలు స్టాల్ ఏర్పాటు చేసిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. . ఈ కార్యమంలో డి.ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి రామూర్తి, ఎం.ఎల్.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెండ దాసునాయుడు, జ్ఞానజ్యోతి ప్రిన్సిపాల్ చింతు క్రిష్ణరావు, పద్మావతి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ పాగోటి రామచంద్రరావు, పద్మవతి డిగ్రీకళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి ఎ. రామక్రిష్ణ తదితరలు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతితో భజన బృందాలకు ఎంపిక


లాటరీ విధానానికి హాజరైన భజన బృందాలు

నరసన్నపేట న్యూస్‌లీడర్-:స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక భక్తి గేయాలు అలాపించుటకు భజన బృందాలను లాటరీ పద్ధతితో ఎంపిక చేస్తున్నమని భజగోవింధం సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు శిమ్మ.లక్ష్మణరావు,డా.గొండు.స్వామిబాబులు తెలిపారు.శ్రీ వేంకటేశ్వరా దేవాలయంలో విలేఖర్ల సమక్షంలో లాటరీ శనివారం తీసారు.సుమారుగా40 భజన బృందాలు హాజరయ్యాయి. ఈసందర్భంగా లక్ష్మణరావు,స్వామిబాబులు మాట్లాడుతు గత 5 సంవత్సరాల నుండి సంవత్సరంలో వచ్చె ఏకదశి పర్వ దినం నాడు లాటరీ పద్ధతిలో ఎంపికైన భజన బృందం వారు ఏకాధశి రోజున సాయంత్రం 6 నుండి 9 వరకు భక్తి రసగాయాలు,ఆధ్యాత్మిక సంకీర్తలనులు ఆలపిస్తారాని వారు చెప్పారు.అయితె ఈ సంవత్సరం నుండి ఈపద్ధతి అవవలంబించామని ఏకాదశి పర్వదినంను లాటరీ ద్వార ఎంపికైన భజన బృందం వారు వేంకటేశ్వర దేవాలయంలో భజన బృందం వారు భక్తి గాయాలు ఆలపిస్తారని లక్ష్మణరావు,స్వామిబాబులు తెలిపారు. వీరికి అలాపించిన భజన బృందవం వారికి కొంత పారితోషకంతో పాటు సత్కారి చందం జరగుతుందని దీనికి డా.జి. స్వామిబాబు ఆర్థిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమల.బాస్కరా రవు,బోయిన.ఆనందరావు,ఎన్. సింహచలం,మూర్తి తదితరులు ఉన్నారు.

వేగవంతంగా మరుగుదొడ్ల నిర్మాణాలు

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఐఐపిఆర్‌డి రాజు పంచాయతీ కార్యదర్శులను కోరారు. స్థానిక ఎంపిడిఓ సమావేశ భవనం లో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిఎఫ్ గ్రామాల్లో మరుగు దొడ్లను వచ్చే నెల 15లోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే నిర్మాణమైన వాటికి తక్షణమే బిల్లులు మంజూరు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని లబ్దిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తీసు కుంటామన్నారు. కాలువల్లో పూడికతీతలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని అభివృద్ధి పనులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల గీతాలు చిరస్మరణీయం

ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రెహమాన్, వెలగపూడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఘం టసాల గీతాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్మరణీ యంగా నిలిచి పోతాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వంరావు అన్నారు. ఘంటసాల 44 వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అమ్మాజమ్మ సూర్యప్రకా శరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం ఆడిటోడియంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఘంటసాల గానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయకులు ఘంటసాల తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిపోయో ఎన్నో మధుర గీతాలు ఆలపించారని కొనియాడారు. వుడా మాజీ చైర్మన్ డాక్టర్ రెహమాన్ మాట్లాడుతు తెలుగు భాషకు తన గాన మాధుర్యంతో సేవలందించిన ఘంటసాల క్విట్ ఇండియా ఉద్యంలో పాల్గొని దేశం ఓసం 18నెలల పాటు జైలుజీవితం అనుభవించిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఫణిభూషన్, రాజేశ్వరి, ప్రకాష్, భాగ్యలక్ష్మి, భూపతిరావు, చింతపల్లి సత్యనారాయణ, ఉమాప్రియ తదితర గాయకులు ఆలపించిన ఘంటసాల గీతలు ఆహూతలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్.కె. మహంతి, రచయిత్రి జాలాది విజయ, చెన్నా తరుమలరావు, బొమ్మిడి సత్యనారాయణ, ఇందిరా సాహిని తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా పోలక్స్ ఇంటెల్లీ 52వ వార్షికోత్సవం


నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పోలక్స్ ఇంటెల్లీ పేరిట పోలక్స్ విద్యా సంస్థల 52వ వార్షికోత్సవం అక్కయ్యపాలెం రాజీవ్‌గాంధీ స్టేడియం (ఏసీ) క్రీడా ప్రాంగణంలో వైభవం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు. పొలాక్స్ ఇంటెల్లీ ఎవాల్వ్, ఎనర్జైజ్, ఎన్‌హ్యాన్స్ అనే ట్యాగ్‌లైన్‌తో నగరంలోని పోలక్స్ స్కూల్ 52వ వార్షికోత్సవం ఎనిమిది శాఖలకు చెందిన సుమారు 3600 మంది బాలల సమన్వయంతో చక్కగా నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వానికి అద్దంపట్టే విభిన్న అంశాలతో భారతీయ భౌగోళిక ప్రదేశాలన్నింటినీ చుట్టి వచ్చిన అనుభూతి కలిగించే సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సందీప్ చిత్రా సారథ్యంలో, వైస్ ప్రిన్సిపాల్ రజనీ చిత్రా పర్యవేక్షణలో గంటా శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, హరినారాయణన్‌లు కలిసి 2016-17 విద్యా సంవత్సరంలో పదోతరగతి 10కి10 జీపీఏ సాధించిన ప్రతిభావంతులకు విజయలక్ష్మీ చిత్రా అవార్డులు, యోగ్యతా పత్రాలిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ ప్రతినిధి మావూరి వెంకటరమణ కుమార్తె రాజీ ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు.

హౌసింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో గృహనిర్మాణాల ప్రగతి అత్యంత దారుణంగా ఉందని, ఆశాఖ అధికారుల పనితీరు మెరుగు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. హుదూద్ ఇళ్లను పంచేసుకొని, అమ్మేసుకుం టున్నారనంటూ ఇఇపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసారు. మంజూరు చేసిన గృహ నిర్మాణాలు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలని ఆదేశించారు. పార్వతీపురం, బలిజిపేట, సీతానగరం మండలాల్లో పనులు ప్రారంభిం చలేదన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక, ఇటుకుల కొరత లేదని, గృహ నిర్మాణాలకు ఎందుకు నిర్మాణ సామగ్రి దొరకడం లేదని ఇంజనీర్లను ప్రశ్నించారు. ఒకటి, రెండు స్థల సమస్యలు తలెత్తితే తహశీల్దారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిందాలన్నారు. వచ్చే సమావేశానికి తహశీల్దారులు హాజరు కావాలన్నారు. పూర్తయిన నిర్మాణాలకు బిల్లులు చెల్లింపులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2018-19 గృహ నిర్మా ణాలకు లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఎప్పటిలోగా ఇస్తారని ఆరా తీశారు. లబ్ధిదారుల జాబితాలను పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించాలని సూచించారు. మంచిరోజు చూసి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తామని ఇంజినీర్లు చెప్పడంతో ఏడాది కాలంగా మంచిరోజు రాలేదా? అని ప్రశ్నించారు. ఉపాధిహామీలో చెల్లించవలసిన 90 రోజుల పనిదినాలపై ఆరాతీసారు. అదనపు కంప్యూటర్ల ఆపరేటర్లను నియమిస్తామని చెప్పారు. వర్క్ ఇన్ స్పెక్టర్ల పనితీరు గ్రేడింగ్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.

రాజీయే రాజమార్గం

జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లాజడ్జి ఆలపాటి గిరిధర్

విజయనగరం, న్యూస్‌లీడర్ : కేసుల వివాదాలు సత్వర పరిష్కారానికి రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా న్యాయ మూర్తి ఆలపాటి గిరిధర్ స్పష్టం చేశారు. జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ సమావేశం మందిరంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ లోక్‌అదాలత్‌ల్లో సివిల్ కేసులు, భార్య భర్తల తగాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాలు కక్షిదా రులు కోరుకునే విధంగా సామరస్య పూర్వకంగా ఇరుపార్టీలు మాట్లాడుకొని న్యాయవాదులు, ప్రాసిక్యూటర్ల సలహాలు, సూచనలతో సామరస్యంగా పరిష్కరించు కోవాలని సూచించారు. కోర్టులో కేసు వేసిన తరువాత రాజీ ఏమిటని కక్షిదారులకు అనుమానం కలగవచ్చునని, కేసులో మీకు ఉన్న హక్కులను వివరిస్తూ రాజీ మార్గాన్ని ప్రయత్నించడం చట్ట ప్రకారం చేయవచ్చని తెలిపారు. క్రిమినల్ కేసులలో రాజీపడగల కేసులు, రాజీ చేయకూడని కేసులను ఆయన వివరించారు. రాజీపడడం వలన డబ్బు, సమయం ఆదా అవుతుందని, కోర్టులో కేసులు పరిష్కారం వేగంగా జరుగుతోందని చెప్పారు. కాంపౌండబుల్ కేసుల్లో భార్య భర్త తగాదాలు పరిష్కరిం చవచ్చన్నారు. నాన్ కాంపౌండబుల్ కేసులో భర్త భార్యను హత్యచేస్తే రాజీకి ప్రయత్నించినా కంటెమ్ప్ట్ అవుతుందన్నారు. రాజీకి ప్రయత్నించిన ఏ. అధికారైనా శిక్షార్హులని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు జడ్జి ఇ.భీమారావు, అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి వి.వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది డి, వెంకటరావు, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు షేక్ రహీమ్, పోలీస్ అధికా రులు, కక్షిదారులు పాల్గొన్నారు.

సీపీఎస్‌పై ఉద్యోగుల ఆగ్రహం

కలెక్టరేట్ వద్ద మహాధర్నా

విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్‌ను రాష్ట్రప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షన్ సాధన సమితి ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు పెద్దఎత్తున ధర్నా చేశారు. జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా నుద్దేశించి ఎపి ఎన్‌జిఓ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.గంగిరెడ్డి, పరిశీలకులుగా వచ్చిన పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపి ఎస్ విధానం ద్వారా ఉద్యోగులను రోడ్డుమీదకు నెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 30ఏళ్ల పాటు సేవలందించిన ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత ప్రశాంతమైన జీవితం గడపడానికి సామాజిక బాధ్యతగా ఇచ్చే పెన్షన్‌ను ఇవ్వకుండా షేర్ మార్కెట్‌లో పెట్టి ప్రభుత్వం జూదం ఆడాలని చూడటం దారుణమన్నారు. కార్యక్రమంలో పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్ బిహెచ్‌ఎస్‌ఆర్ ప్రభూజీ, ఆర్‌వి రమణమూర్తి, నాయకులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, గౌర వాధ్యక్షులు ఎ.శివవర్మ, జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల, ఎపి టిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ఈశ్వరరావు, జెసి రాజు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తవిటనాయుడు, గోపాల పట్నాయక్, ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోగారావు, డి.శ్యామ్, ఎపిటిఎఫ్ ప్రధాన కార్యద ర్శి బుకారి బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దింటి అప్పారావు, సామల సింహాచలం, ఎపి ఎన్‌జిఓ సంఘం మహిళా నాయకులు కృష్ణవేణి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే జోన్ సాధించేంత వరకు పోరాటం ఆగదు

ఎంపీ రామ్మోహన్‌నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్న

టెక్కలి న్యూస్ లీడర్: విశాఖ రైల్వే జోన్ సాధించేంత వరకు పోరాటం ఆగదని శ్రీకాకుళం ఎం.పీ .కింజరాపు రామోహనాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం పరిధి అక్కవరం గ్రామంలో జరిగిన బహిరంగా సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలు అభివృద్ధి పనులను ప్రాంభించారు. టెక్కలి మండలం అక్కవరం చల్లపేటలో రక్షిత మంచి నీటి పథకం, బస్షెల్టర్‌ను ప్రారంభిం చారు. చిన్న తుంగం నుండి జాతీయ రహదారి వరకు 3.5 కోట్లతో జరిగే రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సమస్యలు లేని నియోజకవర్గంగా టెక్కలిని తయారుచేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మూడున్నర ఏళ్ళలో తాను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజాలే గ్రహించలని అన్నారు . రానున్న ఎన్నికలలో అభివృద్ధి తనను గెలిపిస్తుందే అని దీమా వ్యక్తం చేశారు. సభలో మండలం భగవాన్‌పురం సర్పం చి పొన్నాడ తోటారావు, అనుచరులు మూల సాన మల్లెసు సిం హాచ లం, పోన్నాడ ఈశ్వరరావు, 100 మంది వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపి రామ్మోహన్ నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

విండ్‌బల్ టోర్నమెంట్ ప్రారంభం



మల్కాపురం,న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసీ 45వ వార్డు షిప్‌యార్డు కాలనీలో వున్న రిక్రియేషన్ క్లబ్‌లో బొమ్మల గురుమూర్తి మెమోరియల్ విండ్‌బల్ క్రికెట్ పోటీలను హిందూస్థాన షిప్‌యార్డు జనరల్ మేనేజర్ కె.వి. సూర్యరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు .ఈ టోర్నమెంట్ ఈ పోటీలు సోమవారం వరకు జరుగుతాయి. ఈ టోర్నమెంట్ విజేతలకు సోమ వారం బహుమతు అందజేయనున్నట్టు ఆర్గనైజర్ వద్దది హరి తెలి పారు ఈ కార్యక్రమంలో ప్రసాద్, పూడి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

వికలాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ


అనాథులకు అన్న పొట్లాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

విశాఖపట్నం, న్యూస్ లీడర్ : టౌన్ కొత్త రోడ్డు, రైల్వే స్టేషన్ , ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్న వికలాంగులు, వృద్ధులు, పేదలకు స్వామివి వేకానంద్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆహార పొట్లాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ డీఎస్ అగర్వాల్ మాట్లాడుతూ మీ చుట్టు పక్కల ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్ళు, శుభకార్యాలయల్లో మిగిలిపోయిన ఆహారాన్ని వృధాగా పారేయకుండా స్వామీ వివేకానంద స్వచ్ఛంద సంస్థకు అందజేస్తే ఆ ఆహారంతో పదిమంది పేదల ఆకలితీర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమానికి అందరూ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, పి. అప్పలకొండ, డి.ఎల్లారావు, రవి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సవిల్ జడ్జి ఖాసీమ్‌సాహెబ్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మారుతున్న కాలామాన పరిస్థితులు దృష్ట్యా ప్రభుత్వాలు ప్రజలకు అనుకూలంగానే చట్టాలు రూపొందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలసిన బాధ్యత ప్రజలపై ఉందని కోటబొమ్మాళి కోర్టు జూనియర్ సివిల్‌జడ్జి షేక్‌మీరా ఖాసీమ్ సాహెబ్ అన్నారు. స్థానిక కోర్టులో జరిగిన జాతీయ న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రజలు సంక్షేమం కోసమే చట్టాలున్నాయని అందుకే ప్రతి ఒక్కరూ వాటిపై అవగాహన పెంపొందించుకొనేందుకు కృషిచేయాలని సూచించారు. వినియోగదారులు పరిరక్షణ చట్టం అవశ్యకత గుర్తించాలని వివరించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎంద వెంకటరావు మాట్లాడుతూ మనోవర్తి, తదితర చట్టాలుపై అవగాహన కల్పించారు. అలాగే లోక్‌అధాలత్ సభ్యుడు పి. అర్జునరావు, న్యాయవాదులు నంబాల వాసుదేవమూర్తి, దుంపల నర్సింహామూర్తి, పూజారి వాసుదేవరావు, వెలమల అప్పలనాయుడు, ఎల్. శ్రీనివాసరావు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపసర్పంచ్ మృతి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో గల మాసాహెబ్‌పేట పంచాయతీకి చెందిన ఉపసర్పంచ్ హనుమంతు దాలమ్మ (52) అనా రోగ్యంతో మృతి చెందారు. పంచాయతీ అబివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించిన దాలమ్మ మృతి పంచాయతీకి తీరని లోటుయని సర్పంచ్ గడ్డవలస నాగభూషణరావు అన్నారు. అమె మృతి పట్ల పంచాయితీ పాలకవర్గం, పంచాయతీ ప్రజలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మరుగుదొడ్లు నిర్మాణం ద్వారానే ఆరోగ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించటం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం, అభివృద్ధి సాధించవచ్చునని వెలుగు ఏపీఎం ఎస్. హేమసుందరరావు అన్నారు. వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలతో మరుగుదొడ్లు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో డ్వాక్రా మహిళ పదికుటుంబాలతో మరుగుదొడ్లు నిర్మించేందుకు చొరవ చూపాలని, ప్రభుత్వం అందిస్తున్న పారితోషికాన్ని అందుకోవాలని కోరారు.

నూర్పు యంత్రం బోల్తాపడి వ్యక్తి మృతి


ప్రమాదంలో మృతి చెందిన భాస్కరరావు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో గల హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు గ్రామానికి చెందిన బొడ్డేపల్లి భాస్కరరావు (42) నూర్పు యంత్రం బోల్తాపడిన సంఘటనలో అక్కడకక్కడే మృతిచెందాడు. గ్రామస్థులు చెప్పిన వివరాలు ప్రకారం భాస్కరరావు తన సొంత నూర్పు మంత్రం తీసుకొని సాలిపేట గ్రామంలో ఉన్న పొలంలో వరి నూర్పుతుండగా నూర్పు యంత్రం అదుపుతప్పి బోల్తా పడటంతో నూర్పు యంత్రం కిందపడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతినికి భార్య లలితకుమారి, కుమార్తె , కుమారుడు ఉన్నారు. కోటబొమ్మాళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భాస్కరరావు మృతిపట్ల సర్పంచ్ పూజారి శైలజా సత్యాన్నారాయణ సంతాపం వ్యక్తం చేశారు.


సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం

మనిషికి గొప్ప ఆభరణం వ్యక్తిత్వం ఆ వ్యక్తిత్వ విలువ
మన జీవన విధానాన్నీ మార్చేస్తుంది..
అలాంటి వ్యక్తిత్వాన్ని కోల్పోతే
సర్వస్వం కోల్పోయినట్లే..
అందుకే ఎన్నడూ ఆ విలువను చేజార్చుకోవద్దు
-స్వామివివేకానంద



విశాఖపట్నం సోమవారం 12-2-2018

అప్పారావు, హౌప్ట్‌మాన్



ఆధునిక తెలుగు సాహిత్యంలో గురజాడ అప్పారావు విశేష ప్రతిభా వంతుడు. సాహిత్యంలో ఆయన కృషి అంతా నిరాడంబరమూ, మానవీయమూ, నిజాయితీ గల వ్యక్తిత్వపు ప్రతిఫలనమే. తన కాలానికి తగిన సన్నద్ధతతో నిలబడ్డ మనిషి ఆయన. ఊహా ప్రపంచానికి మర్చిపోలేని పాత్రలను కానుకివ్వడమే కాక , తన చుట్టూతా ఉన్న జీవితాన్ని గమనించి, కళాత్మక వ్యాఖ్యానం చేసిన రచయిత గురజాడ.

మానవ ప్రయత్నంలో కళా వికాస మార్గంలో ప్రపంచ ఆధునిక నాటక రంగానికి చెందిన ఈ ఇద్దరూ ఒకే ఏడాది పుట్టడం ఒక విశేషం. ఒకరు జర్మనీలో సిలేసియన్ గ్రామం ఒబేర్సైబ్రున్న్ లో నవంబర్ 15, 1862 న పుట్టగా మరొకరు 21 సెప్టెంబర్ 1862న రాయవరం గ్రామం, విశాఖపట్నం జిల్లా ఆంధ్ర ప్రాంతం లో పుట్టారు. అది కారణంగా, ప్రస్తుతం జర్మనీలోనూ, ఆంధ్రలోనూ వీరి శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి.


హౌప్ట్ మాన్ సిలేసియన్ సాలె కుటుంబాల్లో పుట్టి , ఎన్నో ఒడుదుడుకులకు లోనై, తనకు చిర కీర్తి కలిగించే నాటకం "ద వీవర్స్" రాశాడు. ఈ నాటకం రచనకు ముందర, మితి మీరిన వాస్తవిక వాదం,ఎక్స్ ప్రెషనిస్ట్ ధోరణుల్లో జర్మన్ నాటకం ఉండేది. వీవర్స్ నాటకంలో హౌప్ట్ మాన్ కాలానికి నిలబడే కళాత్మక సృష్టి చేసి, సామాజిక సమస్యలకు ఒక వేదిక కల్పించాడు. నాటకంలో మూల కథ, ఈ సిలేసియన్ సాలె వారు, తమ జీవితం దుర్భరంగా మరి పోతున్నందుకు పని దోపిడీ చేస్తూ, తమ జీవికకు తగు కూలి కూడా చెల్లించని పెత్తందార్ల పై నిరసనగా తిరుగుబాటు చేయడం. వీరి తిరుగుబాటు నాటకంలో ప్రధాన విష యం అయినా, హౌప్ట్ మాన్ వాడిన జన మాండలికం, ఈ నాటకానికి సహజత్వాన్ని సంత రించి పెట్టింది. ముందరి రచయితలైన ఇబ్సెన్ తదితరుల ఫ్రెంచ్ నాట కాలు మధ్య తరగతి కోసం ఉద్దేశించబడి ఉండేవి. శ్రామిక భాషలో, వీవర్స్ సాలె వారి జీవితాల పైన మొదటి వాడుక భాష నాటకం. కథా నాయకులు ఉండరు ఎవరూ, బాధిత సమూ హాలే ఉంటాయి. పాత్రలన్నీ సమా నమైన ప్రతిపత్తి కలిగి ఉంటాయి తప్ప, ఒకరు ఎక్కువా, ఒకరు తక్కువా అని ఉండదు.

ఈ వివరణ , గురజాడ అప్పారావు కూడా నాటక రచయిత గా ఎటువంటి దృక్పథం కలిగి ఉన్నారో విశద పరుస్తుంది. తెలుగు నాటక రంగానికి ఆధునికతను పరిచయం చేస్తూ తన కాలపు సాంఘిక సమస్యల తో ఆయన నాటకాన్ని నింపాడు. దురాశా పరులు, అవకాశ వాదులు, అసాంత చిత్తులు అయిన స్త్రీ ,పురుషులు, తాగుబోతులు, పూజారులు, విషా దంలో ఉన్న ప్రజలతో తెగబడి అమ్మకాలు చేసే వ్యాపారులు, ధూర్త మండలి అంతా మనకు ఈ నాటకంలో కనిపిస్తారు. , శూద్రకుని మృచ్ఛకటికంలో మల్లే, ఈ పాత్రలన్నీ సామాన్య జనుల నుంచి ఉత్పన్నమైనవే , తమ చుట్టూ ఉన్న పరిస్థితుల వల్ల నిస్సహాయ దశలో ఉన్నవే. వారిలో ఎవరికీ ఒక కథకు నాయకా, నాయిక లక్షణాలతో ఎదగ గల సత్తా ఉండదు. మధురవాణి ఒక వేశ్య, గిరీశం, తనకే విశ్వాసాలూ లేని ఒక పెళుసు వ్యవస్థలో పుట్టిన అవకాశవాది, ఎలాంటి బేరాలైనా కుదర్చగల రామప్పంతులు, బ్రాహ్మణ ఛాంధస ఆచార వ్యవహారాల డొల్ల తనం కాపాడాలనే అగ్నిహోత్రావధాన్లు . పిసినారి ముసలి లుబ్ధావధాన్లు తప్ప తాగే యోగి, అతని అనుచరులు వీరందరూ రంగ స్థలం పై సంచరించే జనాభా. వీరు ప్రేక్షకుల నిం పాది తనాలను దెబ్బ తీస్తారు. అయినప్పటికీ, నాటకంలో ఎక్కడా, ఒక అసంగత సన్నివేశం ఉండదు. ఈ నాటకం నొప్పి లేకుండా కోత కోస్తుంది.

కన్యాశుల్కం ఒక సామాజిక ఆచారంగా ప్రస్తుతం లేక పోయినా, వాడుక భాషలో సామాజిక వాస్తవాల చిత్రణలో, మానవ స్వభావాల దర్శనంలో కొత్త పుంతలు తొక్కిన కారణంగా నాటక రూపం అపురూపంగా మిగిలి ఉన్నది. కన్యాశుల్కం నాటకానికి పూర్వపు నాటక రంగ పరిస్థితులు గురజాడ అప్పారావు గారి మాటల్లోనే విశదం అవుతాయి.

ఇంకొక చోట అదే ముందు మాటలో "అసాంతం వాడుక భాష లో వెలువడిన తొలి నాటకం నాదే అనుకుంటాను. ఈ నా ప్రయత్నం విఫలం కాలేదు అన్నది నా నమ్మకం". "పాత ప్రమాణాలు అంటే, చాలా కృతకమైన గ్రాంధిక భాష యతి ప్రాసల నియమం తో బిర్ర బిగుసుకు పోయిన పద్య రచన, ఎన్నాడో కాల దోషం పట్టిన సాహిత్య ప్రక్రియలు, వీటి నిరంకుశత్వం కూడా తెలుగు వాడి మేధస్సును కుంగదీస్తుంది.

జాన్ మిడిల్టన్ లింగ్ , ఐర్లాండ్ దేశపు నాటక కర్త, తన నాటకాలలో జనం మాటల కోసం, తాను పశువుల కాపర్లూ, జాలరి వారూ, పాటల దాసర్లూ, వీరి వెంట కేర్రీ మరియు మెయో ప్రాంతాల్లో తెగ తిరిగాననీ తెలిపాడు. గురజాడ అప్పారావు డైరీల్లో, ఉత్తరాల్లో కూడా, ఇటువంటి జనుల నుడికార, పసికట్టే ప్రయాసకు ఆధారాలు కనిపిస్తాయి. ఇక పాత్రల మాట తీరులో, మనకు గురజాడ ప్రవేశ పెట్టిన కొత్తదనాలు కొల్లలు. అందువల్లనే ఆ నాట కాన్ని అనుసరించి రాయడం సాధ్యం కాదు. సర్ సి.ఆర్. రెడ్డి, "కన్యాశుల్కం నాటక ప్రదర్శన విషయంగా లోటు పాట్లు ఉన్నప్పటికీ, సామాజిక వ్యంగ్యాన్ని సాధించడంలో కన్యాశుల్కం ఒక అగ్రశ్రేణి రచన. అందులో సంపన్నంగా జీవితమూ, మానవీయత ఉన్నాయి. ఆ నాట కపు పాత్రలు వారికి గల దయ, భయాం దోళనలూ, వింత ప్రవర్తనలూ, పట్టింపులూ, ద్వంద్వ ప్రమాణాలూ వీటన్నిటితో సహా, తమకు అందిన జీవితంతో, ఆ జీవితం లోని మూఢ నమ్మకాలూ, ఆచారాలూ, పద్ధతులు సంఘర్షిస్తూ ఉంటాయి. పాత్రలన్నీ ఏవో మూసలకు రూప లుగా కాక, తమ వ్యక్తిత్వ బలంతో నాటకంలో నిలబడ తాయి. హౌప్ట్ మాన్ వలెనే, గురజాడ సైతం ప్రపంచ ఆధునిక నాటక రంగంలో శాశ్వతుడు. ఇరువురి నాటక రచనలు జీవితం పట్ల నిబద్ధత, విశ్వాసం కలిగి, ప్రయోజనకర గుణ శీలాలతో , కరుణ అంతఃప్రవాహంగా నిలిచి ఉంటాయి.



అబ్బూరి రామకృష్ణ రావు
నాట్య - తెలుగు నాటక రంగం నవంబర్ 1966

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

ఇక్బాల్ (మఖ్దూం కవిత)



మఖ్దూం కవిత్వం జీవితం సమగ్ర సంపుటి, ఇటీవల విశాఖలో ఆవిష్కరణ జరిగింది. మొజాయిక్ ఉపాధ్యక్షులు పేరం జయశీలరావు అధ్యక్షతన జరిగిన సభలో, విశాఖ సెంట్రల్ కో ఆప్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు వాహెద్ రచించిన, కవిత్వం అనువాదం కూడా చేసిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి, అభ్యుదయ, ప్రగతిశీల సాహిత్యంలో మఖ్దూం పాత్ర ప్రభావశీలమైనదని, తెలిపారు. షాయరె తెలంగాణ గా పేరొందిన, నైజాం వ్యతిరేక పోరాటోద్యమ సేనాని, కవి, కార్మిక సంఘాల నాయకుడు గా జీవించిన మఖ్దూం కవితలకు వాహెద్ అనువాదాల పై ఎల్.ఆర్. స్వామి, రామతీర్థ , జగద్ధాత్రి వివరణాత్మక ప్రసంగాలు చేశారు. అలనాడు విశాలాంధ్ర 1970లోనే ప్రచురించిన మఖ్దూం కవిత అనువాద సంపుటి లో దాశరథి, గజ్జెల మల్లారెడ్డి, సి.నారాయణరెడ్డి, రాంభట్ల కృష్ణమూర్తి , కౌముది తదితరులు, మఖ్దూం 37 కవితలను ఉర్దూ నుంచి తెలుగు చేసి మనకు అందించారు. వాటిలో ఒక ప్రఖ్యాత గీతం, మఖ్దూం, ఇక్బాల్ మహాకవి పై రాసింది, రైటర్స్ అకాడెమీ పాఠకుల కోసం అందిస్తున్నాము.

ఏ అగ్నినిశ్వాసం
దీ అంధకారాన
అలపిస్తున్నాడు
అంగార గీతాలు
అరుణోదయ ప్రభల
విరజిమ్ముతున్నాడు
మృత్యు భీకర వికట
నృత్యకేళి శమించె
కటిక చీకటి తెరలు
మటుమాయమై పోయె
ఒక జ్వాల పైకెగసి
ఉప్పరము నంటింది
స్వర్లోక యువజనుల
సరసలకు చేరింది
అవని గుర్చిన చర్చ
దివిని చెలరేగింది
బతుకు మలుపుల కొత్త
పాటలను పాడుతూ
అంధతమమున వెలిగె

ఆ అగ్ని సంభాషి
ప్రతి చోట, ప్రతి పీట
ప్రతి నోట నినదించె
ఆ మార్గదర్శకుని
అమరు కవితావాణి
అవి మనుజ మాత్రులకు
అంతుపట్టని నవ్య
కవితా రసావేశ
కమనీయ గీతాలు
లోకమెరుగని
మరో లోకాలలోనుంచి
దివ్య దూతలు పూడు
దివ్యశంఖ ధ్వనులు
దిగ్గగన వనవాటి
దివురించు దీపాలు
అది రాగమా! కాదు
ఆపాదమస్తకము
ఆవహించిన వలపు
టంగార వీచియే!

కథో రక్షిత రక్షిత!

(కథానిలయం
21వ వార్షిక సభలు
11 -12 ఫిబ్రవరి
శ్రీకాకుళంలో)




ట్వెంటీ ఫస్ట్ సెంచరీలో ట్వెంటీ ఫస్ట్ బర్త్ డే జరుపుకుంటున్నది కథల కణ్వాశ్రమం కథానిలయం. తెలుగు సాహిత్య చరిత్రలో ఇరవయ్యో శతాబ్దంలో కథలకు ఒక ఇల్లు లభించింది. ఈ కథాశ్రమాన్ని కట్టిన వారు కాళీపట్నం రామారావు, వారి మిత్రులు. ప్రపంచంలోనే ఇది కథల పేరిట, ఒక భాండాగారం కావడం, తెలుగు సాహిత్య కీర్తి , ప్రయోజనకర స్ఫూర్తి పెంచడమే కాక ప్రపంచ సాహిత్య పురోగతిలో సరిసమానంగా, తెలుగు సాహిత్యం ముదండగులు వేస్తున్నది అనడానికి ఒక బలమైన నిదర్శనం. ప్రతి ఏటా ఫిబ్రవరి రెండో శని, ఆది వారాలు, కథానిలయం వార్షిక సభలు జరగడం ఒక సాహిత్య రివాజు.

కథలు సాంకేతిక యుగ సౌలభ్యాలతో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన ఘనత కూడా కథా నిలయానికి దక్కుతుంది. ఇందువల్ల వందేళ్లుగా తరతరాలుగా తెలుగు కథకుల ఆస్తి సంపదలు దాదాపు మూడు వేల కథలు గా వారానికి ఏడు రోజులూ, రోజుకి ఇరవైనాలుగు గంటలు చదువరులు, కథా ప్రేమికులూ, సాధకులు, శోధకులు, పరిశీలకులు, అనువాదకులు, అధ్య యన వేత్తలు, కొత్త తరాల యువ పాఠకులు అందరికీ అందుబాటులోకి రావ డమే కాదు, ప్రతి నెలా, వీటి సంఖ్య పెరుగుతున్నది. అది ఒక సువార్త, శుభవార్త కూడా.

రాష్ట్రీయ భౌగోళిక పటం దృష్ట్యా ఇది ఉత్తరాంధ్ర అనడం నేటి కాలానికి కరెక్ట్ అయినా, సాంస్కృతికంగా వేల ఏళ్లుగా ఇది కళింగాంధ్ర. కథల్లో పలికే నుడికారాలు ఈ ఉమ్మడి సంస్కృతి లోంచి పదిలంగా ఉనికిలో ఉన్నవే. ఒక సంస్థ, వ్యవస్థ, తను పుట్టిన చోట ఎంత బలంగా ఉంటుందో, అంతే బలంగా, ఇంటర్నెట్ లో తన ఫలితాలను వినియోగంలోకి తేవడం వల్ల యావత్ ప్రపంచమూ ఈ సంస్థ శక్తి , దక్షత తెలుసుకుంటుంది. అలా కథల కాంతి స్తంభం ఒకటి, కళింగ సముద్ర తీరాన దారి దీపంగా నిలబెట్టిన వ్యక్తి కాళీపట్నం రామారావు. ఈ సంస్థ ప్రస్తుత పని ప్రదేశం, ఒక చిన్న ఇల్లు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వ సాక్షాలు, జిల్లా కలెక్టర్ కూడా, కథానిలయం పేరిట, కథల లైబ్రరీ, సభ భవనం ఉండేలా కనీసం ఒక ఎకరం స్థలం కేటాయింపు, భవన నిర్మాణ నిధులు మంజూరు చేయడం, నేటి సాంస్కృతిక అవ సరం. ఇక్క డికి వచ్చిన వారు చదువు కునే మంచి రీడింగ్ రూమ్, వారికి కావలసిన కథల ప్రతులు కాపీలు (తగు చెల్లింపుతో) జెరాక్స్ ద్వారా పొందే సౌకర్య మూ, పని చేసే కార్యాలయ అనుక్రమణిక, అప్పుడ ప్పుడూ కనీసం ఉత్త రాంధ్రలో అయినా కొన్ని సభలు, సమావేశాల నిర్వహణ, ప్రస్తుత కథానిలయ నిర్వాహక మండలి తమ భవిష్యత్ బాధ్యతలుగా చేపట్టాలి. జాతీయ అంతర్జా తీయ కథలు సైతం ఇక్కడికి ఎవరైనా పంపినా, తాము సేకరించినా, ఆ విభా గం కూడా ఉండడం ఒక సాహిత్య ప్రపంచీకరణ అనుసారమైన అవసరం.

కథల అనువాద ప్రణాళికలో వచ్చి చేరిన అనువాదాల సాఫ్ట్ కాపీలు కూడా నేటి వెసులుబాటు ప్రకారం డిజిటల్ రూపంలో భద్ర పర్చడం, ఒక తక్కువ ఖర్చుతో కూడిన, ఒక ఉపయుక్త కార్యక్రమం. కారా మాస్టారు రూపొందించిన ఒక స్టోరీ సెంటర్ ఏర్పాటు, నూతన యుగ అవసరాల మేరకు, నిరంతర నవీనతా సేకరణ, స్వీకరణ, అమలు, ఆచరణ, ద్వారా పూర్తి స్థాయి దక్షతకు, కార్య శీలతకు ప్రయాణిస్తుంది. నేటికీ జరిగినది తక్కువేమీ కాదు. అలా అని, ఇదే చాలు అనుకోనప్పుడే, మానవుడైనా, మానవుడి కథ అయినా పురోగామి లక్షణంతో నడక సాగించింది. ఇది మనిషికే కాదు, సర్వతోముఖ మానవుడి గురించిన కథల కొత్త కంచి, కథానిలయానికి వర్తిస్తుంది. కథో రక్షతి రక్షిత!

-మొజాయిక్ డెస్క్





మనిషి నా భాష

కిల్లాడ సత్యనారాయణ కవిత్వం లోకార్పణ

తాను ఉతరప్రదేశ్ ఐ.పి.ఎస్. కేడర్‌కు చెందిన నర్సీపట్నం తెలుగు వారు కిలాడ సత్యనారాయణ. ప్రస్తుతం కొన్ని సంవత్సరాలుగా, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ గా పదవి నిర్వహణలో, విజయవాడలో ఉన్నారు. మొదట్లో టీచర్ గా ఉద్యోగం చేస్తూ, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరై, విజయాన్ని సాధించిన తెలుగు తేజం ఈ యువకుడు. గత ఇరవై ఏళ్లుగా ఉత్తరప్రదేశ్ లోనే ఔద్యోగిక విధుల నిర్వహణ చేస్తున్నావీరిలోని తెలుగు కవి, తల ఎత్తి వెలువరించిన కవిత్వ సంపుటి ఇది. గాంధీజీ తన గురువుగా, ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాల పఠనం తన ప్రవృత్తిగా గల ఈ ఉన్నత అధికారి కవుల్లో కవిగా కలిసిపోయి తన కవిత్వ పుస్తక ఆవిష్కరణ నిండుగా ఫిబ్రవరి 10న , విశాఖలో జరుపుకున్నారు. ఆచార్య ఎన్.గోపి ఆవిష్కర్తగా, కిలాడ సత్యనారాయణ, ఎన్నో ఏళ్లుగా రాస్తున్నా, కాస్త ఆలస్యంగా, అచ్చు లోకి వచ్చిన కవిగా ప్రస్తావిస్తూ, వారి తాత్విక చింతన, సరళ రచన, కవిత్వ ధర్మంతో నిండి ఉన్నాయని తన పరిశీలనగా తెలిపారు. కవి సత్యనారాయణ, తన అధ్యాపకులు, గురువుగా సంభవించే విశ్వేశ్వర వర్మ భూపతిరాజు, రచయిత భగవంతం. సత్యనారాయణ గారి సన్నిహిత వంగల మిత్రుడు హర్షవర్ధన్ పాల్గొన్న సభ, విశాఖ రసజ్ఞ వేదిక అధ్వర్యంలో, డా. రఘురామారావు అధ్యక్షతన జరిగింది. భగవంతం తన సమీక్షలో, సత్యనారాయణ కవిత్వ సార్థక పంక్తులను,కవిగా వారి వికాసాన్ని , మనో ధర్మాన్ని వివరిస్తూ "మనిషి నా భాష" సంపుటిపై, చదవాలనే శ్రద్ధ, ఆసక్తి కలిగేలా పరిచయం చేశారు. కిలాడ సత్యనారాయణ గారి ఒక కవిత దిగువన.

సామాజిక చైతన్య స్పృహ ఆలోచించే వారిని ఊరికనే ఉండనియ్యదు. జాతి అభిజాత్య అహంకారం, అలవి కాకుండా పెరిగితే, ఏమవుతుందో గత శతాబ్దం తెలిపిన చరిత్ర పాఠం బాగా ఎరిగిన వారు సత్యనారాయణ. ఇవి తొలి సంపుటి కవితలే కావచ్చు కానీ తొలకరి కవితలు కావు అన్నది కవి గోపీ మనకిచ్చిన స్పష్టత. అది సత్యమని, ఈకవిత చెప్తుంది. సత్యనారాయణగారి కవిత "మీన్ కాంఫ్", పాఠకులకు వారి పట్ల గౌరవం పెంచుతుంది. ఇదే ఇతివృత్తం ఎలా జాతీయ పరిస్థితుల్లో కవి లోకాన్ని కదిలించ్చిందో చెప్పాలంటే, ప్రముఖ దేవీప్రియ హిట్లర్ నవ్వు అనే ఒక ప్రసిద్ధ కవిత దశాబ్దాల కిందట వెలువరించారు. ఆధునిక తెలుగు సాహిత్యం చదువ అవకాశం లేని దూరాన ఉత్తరప్రదేశ్ లో తన ఉన్న ఉద్యోగ విధుల్లో ఉంటూ కూడా, తెలుగు కవి సత్యనారాయణ రాసిన సామాజిక దృష్టి కోనంతో సంపన్నంగా ఉన్న కవిత తక్కువలో ఎక్కువ చెప్పినది. దీన్నే "అల్పాక్షరముల అనల్పార్థ రచన" అని పెద్దలన్నారు. . చదవండి

మీన్ కాంఫ్ కిల్లాడ సత్యనారాయణ కవిత

మీన్ కాంఫ్ కు
ప్రాచుర్యం పెరుగుతోంది
మనలో నిదురోతున్న
సైతాను మేలుకొంటున్నాడు
పావురం ఎగురవేసే చేతుల్లో
హిట్లర్ బొమ్మ రెపరెపలాడుతోంది
చరిత్ర త్రవ్వకాల్లో దొరికిన సత్యం ఏమంటే
సమేతం పై ప్రత్యేకం సాధించిన ఆధిపత్యం
పరపీడన సౌఖ్యంలో
సహజీవనం
దెయ్యాల సినిమాలకు
ప్రాధాన్యం పెరుగుతోంది
మాంత్రికుల మాటలకు
భక్తులు పెరుగుతున్నారు
మనలో నిదురోతున్న హిట్లర్
మళ్ళీ ప్రాణం పోసుకుంటున్నాడు
చంపడం, చావడం
జీవించడం, ఆనందించడం పై పెత్తనం చేస్తోంది
మనిషి మనిషిలో
శుద్ధ నెత్తురు కై శోధన మొదలైంది
అందుకే మనిషి మనిషికి భయపడుతున్నాడు
("మీన్ కాంఫ్" జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ ఆత్మకథ)

-రామతీర్థ



సంచలన వార్తా పత్రిక
లీడర్

గాడి తప్పుతున్న సాయిధరమ్‌తేజ్

అరంగేట్ర సినిమా 'రేయ్' అతీ గతీ లేకుండా పోయి ఇంకా మొదలవకముందే సాయిధరమ్ తేజ్ కెరీర్ అయోమయంలో పడిపోయింది. అలాంటి సమయంలో అల్లు అరవింద్.. దిల్ రాజు లాంటి పెద్ద నిర్మాతలు ముందుకొచ్చి తేజును నిలబెట్టే ప్రయత్నం చేశారు. 'పిల్లా నువ్వు లేని జీవితం' సినిమాతో అతడికి సక్సెస్ అందించారు. దిల్ రాజుకు మెగా మేనల్లుడు నచ్చేసి అతడితో వరుసగా 'సుబ్రమణ్యం ఫర్ సేల్'.. 'సుప్రీమ్' సినిమాలు నిర్మించాడు. అవి కూడా సక్సెస్ అయి మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన కాబోతున్న తర్వాతి స్టార్ అంటూ కితాబులందుకున్నాడు తేజు. కానీ ఇక తర్వాతి స్థాయికి చేరతాడని అనుకుంటుండగా కథ అడ్డం తిరిగింది. కానీ తిక్క.. విన్నర్.. నక్షత్రం.. లాంటి రాంగ్ సినిమాలు చేశాడు. కెరీర్ గాడి తప్పింది. మళ్లీ దిల్ రాజు లైన్లోకి వచ్చి 'జవాన్' ద్వారా తేజును లేపే ప్రయత్నమూ ఫలించలేదు. 'ఖైదీ నంబర్ 150'తో ఫాంలోకి వచ్చాడు కదా అని వినాయక్ కు అప్పగిస్తే.. అతను 'ఇంటిలిజెంట్' అంటూ తన కెరీర్లోనే అత్యంత పేలవమైన సినిమా తీసి మెగాస్టార్ మేనల్లుడిని నిలువునా ముంచేశాడు. ఈ సినిమా విషయంలో తేజును అనడానికేమీ లేదు. వినాయక్ పెద్ద దర్శకుడు కదా.. అతను ఎలా చెబితే అలా చేసుకుపోయాడు.

బ్రాండిక్స్ 28వ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ : అచ్యుతాపురంలోని బ్రాండెక్స్ అధ్యర్యంలో 28వ కంటివైద్య శిబిరం ఆదివారం ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాలలో జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామీణ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వృద్ధులు, యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరస్వామి మాట్లాడుతూ సేవ భాగంలో భాగముగా ప్రజలకు వెలుగు చూపే విధంగా ఈ కార్యక్రమాలు బ్రాండిక్స్ ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రజలందరూ వినియోగించుకొని వారి జీవితాల్లో ఆనందంగా ఉండాలని తెలిపారు. కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి నుండి పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత కళ్లజోళ్లు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారిని కాకినాడకు తరలించి అక్కడ ఆపరేషన్లు చేయనున్నారని తెలిపారు. ఈ శిబిరంలో వెయ్యికి మందికిపైగా పాల్గొన్నారు.

ఎన్‌టీఎస్‌ఈ స్టేజ్-1లో

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన 2017 ఎన్‌టీఎస్‌ఈ స్టేజ్-1 పరీక్షలో వైజాగ్ జోన్ చెందిన ఏడుగురు చైతన్య విద్యార్థులు ఎంపికై సంచలనం సృష్టించారని ఆ జోన్ ఏజీఎం ఎమ్వీ సురేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 142 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో 111మంది చైతన్య నుంచి ఎంపిక కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందనికి శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎస్.రావు, డైరెక్టర్ సీమ, ఆర్ఐ ఆశిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

క్లైమాక్స్‌లో భరత్ అను నేను



కొరటాల శివ - మహేష్ బాబు కాంబినేషన్తో వచ్చిన శ్రీ మంతుడు ఏ రేంజ్ లో హిట్ కొట్టిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలో వచ్చే భరత్ అను నేను సినిమాపై కుప్పలుగా ఆశలు పెట్టుకున్నారు మహేష్ ఫ్యాన్స్. ఆ సినిమా కోసం ఎంత ఆశగా ఎదురుచూస్తున్నారో... వారికి ఓ గుడ్ న్యూస్. అదేంటంటే... భరత్ అను నేను షూటింగ్ త్వరత్వరగా జరుగుతోంది. అన్ని పార్ట్ లను తెరకెక్కించి ఎలాగైనా మార్చి2 కల్లా షూటింగ్ ముగించేయాలని భావిస్తోంది. అలాగే డబ్బింగ్ తదితరాలు కూడా మార్చి 8 కల్లా పూర్తి చేయాలన్న నిశ్చయంతో ఉన్నారు దర్శక నిర్మాతలు. చివరగా ఓ పాటని హీరో హీరోయిన్ల మధ్య చిత్రించాల్సి ఉంది. అది కూడా హైదరాబాద్ లోనేనట. ప్రస్తుతం సినిమా షూటింగ్ నగరంలోనే జరుగుతోంది. భారీ స్థాయిలో ప్లాన్ చేసిన క్లైమాక్స్ దృశ్యాలను కొరటాల తనదైన శైలిలో తెరకెక్కిస్తున్నారు. ఇందుకోసం భారీగా ఖర్చుపెట్టినట్టు కూడా సమాచారం. రామ్ - లక్ష్మణ్ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ యాక్షన్ ఎపిసోడ్ ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుందని అంటున్నారు. మహేశ్ ఈ సినిమాలో తొలిసారి ముఖ్యమంత్రిగా - రాజకీయ నాయకుడిగా కనిపిస్తున్నాడు. సందేశంతో కూడిన చిత్రంగా తెలుస్తోంది. ఎలాగైనా ఏప్రిల్ 27 న సినిమాను విడుదల చేయాలని భావిస్తోంది చిత్రయూనిట్. కాని అదే రోజున ఇప్పుడు కాలా సినిమా డేట్ ఇచ్చారు కాబట్టి.. వీళ్లు ఏం చేస్తారో చూడాలి.

చైతూ-శ్యామ్‌లో కాంబోలో మూవీ



ఓ కాంబినేషన్ రిపీట్ అయితే చూడాలని అభిమానులు ఎప్పటి నుంచో ఆశపడుతున్నారు. అక్కినేని నాగచైతన్య రెండో సినిమా సమంత మొదటి సినిమా అయిన ఏమాయ చేశావే. ఆ తరువాత మనం, ఆటోనగర్‌సూర్య వంటి చిత్రాల్లో నటించడమే కాకుండా నిజజీవితంలో కూడా ఒక్కటయ్యారు. పెళ్ళి తర్వాత కూడా అసలు విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొకటి సినిమాలు చేసుకుంటూ ఇద్దరూ తమ తమ చిత్రాల్లో బిజీబిజీగానే వుంటున్నారు. అయితే చైతూ-సమంత కలయికలో మరో సినిమా వస్తే బావుండని గత కొంత కాలంగా అక్కినేని ఫ్యాన్స్ నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. నాగ్ కూడా చాలా సార్లు తప్పకుండా ఉంటుందని స్పందించారు. ఆ మధ్య రెండు మూడు సినిమాలు వస్తున్నాయని కొన్ని రూమర్స్ వచ్చాయి. ముఖ్యంగా మారుతి - శైలజ రెడ్డి అల్లుడులో నటిస్తున్నారు అనే టాక్ వచ్చింది. కానీ ఏవి ఫైనల్ కాలేదు. అయితే ఆ కోరిక మరికొన్ని రోజుల్లో నెరవేరబోతోంది. రచయితగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న కోన వెంకట్ వారిద్దరిని వెండితెరపై చూపించడానికి ప్రయత్నం చేస్తున్నాడు. కోన వెంకట్ నిర్మాతగా కూడా మారిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా నిన్నుకోరి సినిమాకు డివివి. దానయ్య తో కలిసి సహ నిర్మాతగా వ్యవహరించిన ఆయన ఎట్టకేలకు హిట్ అందుకున్నారు. అయితే రీసెంట్ గా అదే దర్శకుడితో మరొక సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. నాగ చైతన్య - సమంత అందులో నటించనున్నారు. నిన్ను కోరి సినిమా తరువాత చైతు ఆ దర్శకుడు శివ నిర్వాణ చెప్పిన కథకు ఒకే చెప్పేశాడు. ఇక హీరోయిన్ గా సమంత అయితే బావుంటుందని కోన వెంకట్ గారు ఆ కాంబినేషన్ ని ఎట్టకేలకు సెట్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను మొదలు పెట్టి త్వరలో సినిమాను స్టార్ట్ చేయాలనీ చేస్తున్నారు.

కమాండింగ్ చేస్తున్న సాయిపల్లవి



ప్రస్తుతం ప్రతి ఇండస్ట్రీలో హీరోల డామినేషన్స్ ఉంటుంది అనడంలో ఎలాంటి అనుమానం లేదు. హీరో కథను ఒకే చేస్తే షూటింగ్ మధ్యలో సీన్స్ పై అభ్యంతరం చెబితే వెంటనే మార్చేస్తుంటారు. హీరో తప్ప ఎవరు అలాంటి సాహసం చేయరు. కానీ సినిమా రిజల్ట్ లో భాగమయ్యే హీరోయిన్స్ కి ఆ హక్కు ఉన్నప్పటికీ వారు కథ ఒకే చేస్తే మళ్లీ ఏమనుకున్నా ఎంత చెప్పినా తేడా ఏమి ఉండదు. చెప్పింది చేయాలి అంతే. కానీ బాలీవుడ్ లో ఈ మధ్య కొంత మంది కథానాయికలు సినిమా ఫెయిల్ అయితే మాపై కూడా ప్రభావం పడుతుందని కథలో మార్పులు చేయిస్తున్నారు. అయితే అదే తరహాలో సౌత్ చిన్నది సాయి పల్లవి కూడా డిమాండ్ చేస్తోంది. ఏ మాత్రం సందేహం లేకుండా తన క్యారెక్టర్ విషయంలో అనుమానం ఉంటే డెప్త్ యాడ్ చేయండి అనేస్తుందట. అమ్మడు చేసింది కొన్ని సినిమాలే. పైగా స్టార్ హీరోలతో కూడా ఎక్కువ చేయలేదు. కానీ స్టార్ హీరోల రేంజ్ లో అర్డర్లు వేస్తోందట. ఎదో గ్లామర్ లుక్ లో ఫ్యాషన్ డ్రెస్సుల్లో నాలుగు షాట్స్ లలో కనిపించే లావణ్య త్రిపాఠీ లాగా కాకుండా అమ్మడు కొంచెం కొత్త రూల్ ఫాలో అవుతోందని అందరు అనుకుంటున్నారు. అయితే ఈ తరహాలో ఒక సౌత్ హీరోయిన్ చేస్తోంది అంటే కొంచెం చెప్పుకోదగ్గ విషయమని చెప్పాలి. హీరోతో పాటు సమానంగా ఫెయిల్ అయితే భరించాలి కాబట్టి హీరోయిన్ అలా చెప్పడంలో తప్పు లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**